FOR ADS......
ఆకాంక్ష
CONTACT:
8333818121

# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్, సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121

ఎడిటర్
పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :158 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ బుధవారం- 28 - జనవరి - 2026

## ఫ్రాన్స్ లో తొలి హిందూ దేవాలయానికి శంకుస్థాపన



పారిస్ సమీపంలో హిందూ దేవాలయం నిర్మాణం

ఇండియా నుంచి వచ్చిన తొలి రాళ్లకు ఘన స్వాగతం

మన భారతీయ వాస్తుశిల్ప సంప్రదాయాలు, ఫ్రెంచ్ ఇంజనీరింగ్ నైపుణ్యంతో ఆలయ నిర్మాణం

ఢిల్లీ : భారత్ ఫ్రాన్స్ మధ్య సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాలు మరింత బలోపేతమయ్యేలా మరో అడుగు పడింది. పారిస్ సమీపంలోని బుస్సీ-సెయింట్-జార్జెస్‌లో నిర్మాణమవుతున్న మొదటి హిందూ దేవాలయానికి శంకుస్థాపన చేశారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన తొలి రాళ్లు వచ్చాయి. ఈ రాళ్లకు అక్కడున్న ఇండియన్ కమ్యూనిటీ ఘన స్వాగతం పలికింది. మిగతా..2లో

## ప్రత్యేక పూజలతో మేడారానికి పగిడిద్దరాజు



పూనుగొండ్ల నుంచి మేడారం దిశగా పగిడిద్దరాజు ప్రయాణం ఘనంగా ప్రారంభమైంది.

కోయ పూజారులు సంప్రదాయ పద్ధతుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, పగిడిద్దరాజును మేడారం తీసుకొస్తున్నారు.

మేడారం జాతరకు ముందుగా జరిగే ఈ కార్యక్రమం గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది.

మహబూబాబాద్: మేడారం మహాజాతర నేపథ్యంలో గంగారం మండలం పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు మేడారం వైపు బయలుదేరారు. సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోయ పూజారులు పగిడిద్దరాజును మిగతా..2లో

## తెలంగాణ వచ్చిన తొలి పదేళ్లలో ప్రజల సమస్యలు తీరలేదు




- తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాలను ప్రారంభించిన కోమటిరెడ్డి
- సరైన విద్య అందితేనే పేదల సమస్యలు తీరుతాయన్న మంత్రి
- విద్యార్థులకు స్కిల్స్ లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తొలి 10 ఏళ్లలో ప్రజల సమస్యలు తీరలేదని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండలోని బొట్టుగూడలో

## ముఖ్యమంత్రి విదేశాల్లో ఉన్న సమయంలో కీలక భేటీ..

# స్పందించిన మల్లు భట్టివిక్రమార్క

- విదేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నిన్న రాత్రి భట్టివిక్రమార్కతో మంత్రులు సమావేశం
- ఉప ముఖ్యమంత్రితో మంత్రులు సమావేశం కాకూడదా అని భట్టివిక్రమార్క ప్రశ్న
- సీఎం అందుబాటులో లేనందున తనతో చర్చించేందుకు వచ్చారని స్పష్టీకరణ




హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో ఉండగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ నిన్న రాత్రి సమావేశం కావడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ భేటీపై మల్లు భట్టి విక్రమార్క స్పందించారు. ఉప ముఖ్యమంత్రితో మంత్రులు సమావేశం కాకూడదా అని ఆయన ప్రశ్నించారు. మంత్రులు తనతో భేటీ కావడం సాధారణ విషయమేనని ఆయన స్పష్టం చేశారు. ఇది పాలనాపరమైన అంశాలపై జరిగిన సమావేశమని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి అందుబాటులో లేనందున మంత్రులు ఉప ముఖ్యమంత్రిగా తనతో చర్చించేందుకు వచ్చారని ఆయన పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కేటీఆర్



- సింగరేణి బొగ్గు కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్
- కుంభకోణాన్ని ఆధారాలతో బయటపెట్టడంతో కాంగ్రెస్‌లో వణుకు ప్రారంభమైందన్న కేటీఆర్
- సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

హైదరాబాద్: సింగరేణి బొగ్గు కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం ఈరోజు గవర్నర్‌ను కలిసి సింగరేణిలో బొగ్గు కుంభకోణం జరిగిందని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసింది. మిగతా..2లో

## యాసిడ్ దాడుల వివరాలను మాకు అందజేయాలి రాష్ట్రాలు, యూటీలకు సుప్రీంకోర్టు ఆదేశాలు




- యాసిడ్ దాడుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- యాసిడ్ దాడుల వివరాలను సంవత్సరాల వారీగా అందించాలని అన్ని రాష్ట్రాలకు, యూటీలకు ఆదేశాలు

ఢిల్లీ : యాసిడ్ దాడుల కేసుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. యాసిడ్ దాడుల కేసుల సంఖ్య, కోర్టుల్లో వాటి పురోగతి, దాడుల తర్వాత ప్రాణాలతో బయటపడిన వారికి అందించిన పునరావాస చర్యలపై

## మన బంధం ఈనాటి కాదు

# కొత్త శిఖరాలకు ఐరోపా, భారత్ సహకారం

భారత్ , ఈయూ ఒప్పందంపై యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు కోస్టా కీలక వ్యాఖ్యలు




ఢిల్లీ : భారత్- ఈయూ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం చరిత్రాత్మక ముందడుగు అని యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా తెలిపారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య కీలక ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం కుదిరేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో చొరవ చూపారని అన్నారు. ఐరోపా, భారత సహకారం కొత్త శిఖరాలకు చేరుతోందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. ఈ ఒప్పందం భారత్- ఐరోపా దేశాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. ఐరోపా, భారత బంధం ఈనాటిది కాదని, తమ పూర్వీకులు కూడా గోవాకు చెందిన వారు ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా తన విదేశీ భారతీయ కార్డును చూపించారు. "నేను యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడిని కావచ్చు. కానీ నేను విదేశీ భారతీయుడిని కూడా. నా మూలాలు గోవాలో ఉన్నందుకు నేను గర్విస్తున్నాను. నా తండ్రి కుటుంబం ఇక్కడి నుంచే వచ్చింది. అందుకే భారత్ – ఐరోపా మధ్య ఉన్న సంబంధం నాకు మరింత ప్రత్యేకం. ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్ ది. మన రెండు ఖండాల మధ్య ఎన్నో శతాబ్దాలుగా వ్యాపారం సాగుతోంది. భౌగోళిక రాజకీయ స్థిరత్వానికి, ఆర్థిక వృద్ధికి చాలా ముఖ్యమైనది. ఈ వాణిజ్య ఒప్పందాలు దేశాల మధ్య ఆర్థిక నియమాలతో పాటు భాగస్వామ్య శ్రేయస్సును ప్రోత్సహిస్తాయి. అందుకే ఈ రోజు కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి చారిత్రాత్మక ప్రాధాన్యం ఉంది. ఇప్పటివరకు జరిగిన అత్యంత ప్రతిష్ఠాత్మక ఒప్పందాల్లో ఇది ఒకటి. ఇది సుమారు రెండు బిలియన్ ప్రజల మార్కెట్‌ను సృష్టిస్తుంది."

## వరుసగా 9వసారి బడ్జెట్

# చరిత్ర సృష్టించనున్న నిర్మలమ్మ

- ఫిబ్రవరి 1న వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి
- మోదీ ప్రభుత్వంలోనే అత్యధికంగా బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన రికార్డు
- బడ్జెట్ చరిత్రలో ఆసక్తికరమైన విశేషాలు ఇవే!




ఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి చరిత్ర సృష్టించబోతున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన ఆమె వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఒకే ప్రధానమంత్రి హయాంలో వరుసగా తొమ్మిది బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన తొలి ఆర్థిక మంత్రిగా ఆమె రికార్డు సొంతం చేసుకోనున్నారు. దేశ ఆర్థిక పరిస్థితులు, అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మధ్య ఈసాలరి బడ్జెట్‌లో కీలక సంస్కరణలు ఉండనున్నాయని అంచనాలు ఉన్నాయి. 2019లో ప్రధాని నరేంద్ర మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మలా సీతారామన్‌ను మహిళా ఆర్థిక మంత్రిగా నియమించారు.

## నేడు తాడేపల్లికి వైఎస్ జగన్




- మంగళవారం ఉదయం 11.50 గంటలకు బెంగళూరు నుంచి గన్నవరం చేరుకోనున్న జగన్
- రోడ్డు మార్గంలో 12.30 గంటలకు తాడేపల్లి నివాసానికి
- నియోజకవర్గ నేతలతో సమీక్ష నిర్వహించనున్న జగన్

అమరావతి : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు బెంగళూరు నుంచి తాడేపల్లికి రానున్నారు. నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం లక్ష్యంగా వారానికి ఒకరోజు నేతలు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించాలని

## 10 జిల్లాల్లో 201 క్లస్టర్లు - 303 మండలాల్లో

# ఉద్యానపంటల అభివృద్ధికి ప్రతిపాదనలు

- 20కి పైగా ప్రాజెక్టుల అభివృద్ధితో కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టు, 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీళ్లు
- వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



అమరావతి : గ్లోబల్ మార్కెట్ డిమాండ్?కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. దానికి అనుగుణంగా అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. జగన్ ప్రభుత్వం పడగొట్టినవి నిలబెడుతూ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేద్దామని దిశానిర్దేశం చేశారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలోని 10 జిల్లాలను ఉద్యాన రంగానికి కేంద్ర బిందువుగా తీర్చిదిద్దేలా సమీకృత అభివృద్ధి ప్రణాళికలపై క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. పూర్వోదయ, సాస్కి, రాష్ట్ర ప్రభుత్వ నిధుల వినియోగంలో మిగతా..2లో

## మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలి

- ★ టీడీపీ బలం, బలగం కార్యకర్తలేనన్న నారా లోకేశ్
- ★ గ్రామ స్థాయి కార్యకర్త పొలిట్‌బ్యూరో వరకు ఎదగాలని ఆకాంక్ష
- ★ పార్టీ పదవులకు టర్మ్ లిమిట్ ఉండాలని ప్రతిపాదన
- ★ పెన్షన్లకే ఏటా రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్న మంత్రి




అమవరాతి : మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలోనూ మార్పులు రావాలని, గ్రామ స్థాయి పార్టీ అధ్యక్షుడు పొలిట్‌బ్యూరో స్థాయి వరకు ఎదిగేలా సంస్కరణలు చేపట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీకి కార్యకర్తలే బలం, బలగం అని, వారి త్యాగాల పునాదులపైనే తెలుగుదేశం పార్టీ నిలబడి ఉందని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నూతనంగా నియమితులైన 25 పార్లమెంట్ నియోజకవర్గాల కమిటీల కోసం ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేశ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలు**

దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని బలమైన కార్యకర్తల వ్యవస్థ ఒక్క తెలుగుదేశానికే సొంతమని లోకేశ్ అన్నారు.

మొదటి పేజి తరువాయి

## మన బంధం ఈనాటి కాదు- కొత్త శిఖరాలకు

# ఐరోపా, భారత్ సహకారం

### ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు

### 'వారందరికీ నా ధన్యవాదాలు'

మరోవైపు భారత్ –ఈయూ మధ్య స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం కుదరడంలో పీయూశ్ గోయల్ , సెఫ్ కోవిక్ తీవ్రంగా శ్రమించారని ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ అన్నారు. "ఈ ఒప్పందాన్ని పూర్తి చేసేందుకు ఎంతో కష్టపడిన వారందరికీ నా ధన్యవాదాలు. ముఖ్యంగా ఈయూ వాణిజ్య కమిషనర్ మారోస్ సెఫ్ కోవిక్ , భారత వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ ప్రత్యేకంగా నా కృతజ్ఞతలు. మీరిద్దరు ఈ డీల్ కోసం చాలా కష్టపడ్డారు. ఇలాంటి చారిత్రక ఒప్పందం మీరు లేకుండా ఉంటే సాధ్యమయ్యేది కాదు." అని అన్నారు. "భారత్ – ఈయూ ఒప్పందం వల్ల కేవలం ఆర్థికంగా మాత్రమే బలవంతం కావట్లేదు. ప్రస్తుత అస్థిర ప్రపంచంలో తమ ప్రజలకు భద్రతను అందిస్తున్నాం. ఈ రోజు ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు, ప్రజాస్వామ్య దేశాలు వారి తొలి భద్రత, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంతో భారతీయ నైపుణ్యం, సామర్థ్యానికి యూరోపియన్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ తోడై కలిసి పనిచేస్తాయి. ఫలితంగా ఉన్నత స్థాయికి చేరుకుంటాం. మాకు అందించిన ఈ అద్భుతమైన ఆతిథ్యానికి ధన్యవాదాలు. భారత గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాం. ఇది నాకు జీవితాంతం గుర్తుకు ఉంటుంది."

**--ఉర్సులా వాన్‌డెర్ లెయన్, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు**

దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ చర్చల తర్వాత ఈ భారీ ఒప్పందం ఒక కొలిక్కి వచ్చింది. 1962లో ఐరోపా ఆర్థిక సముదాయంతో భారత్ సంబంధాలు ప్రారంభించగా, 2004లో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదిరింది. 2007లో మొదలైన ఫ్రీూ చర్చలు అనేక అడ్డంకులను దాటుకుని నేడు ఒక వాస్తవ రూపం దాల్చాయి. ఐరోపా సమాఖ్య ఇప్పటికే భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2024–25లో ఇరుపక్షాల మధ్య సుమారు 13 వేల 600 కోట్ల డాలర్ల వాణిజ్యం జరిగింది. ఈ ఒప్పందంతో భారత్‌కు 45 కోట్ల జనాభా ఉన్న ఐరోపా మార్కెట్ అందుబాటులోకి రానుంది. వస్త్రాలు, తోలు వస్తువులు, ఐటీ సర్వీసులు, ఫార్మా రంగానికి ఈ ఒప్పందం ద్వారా భారీ ఊరట కలగనుంది. అటు ఐరోపాకు చెందిన యంత్రాలు, వైన్, ఇతర ఉత్పత్తులపై భారత్ సుంకాలు తగ్గించనుంది. అంతర్జాతీయంగా అమెరికా టారిఫ్ విధానాలు, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం వంటి అనిశ్చితి నెలకొన్న సమయంలో, ఈ ఒప్పందం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక బలమైన సంకేతాన్ని పంపింది.

# నేడు తాడేపల్లికి వైఎస్ జగన్

ఇదివరకే నిర్ణయించిన వైఎస్ జగన్ గత బుధవారం ఏలూరు నియోజకవర్గ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలో రేపు బుధవారం కూడా నేతలు, కార్యకర్తలతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ఈ రోజు ఉదయం బెంగళూరు నుంచి విమానంలో బయలుదేరిన వైఎస్ జగన్ 11.50 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 12.50 గంటలకు తాడేపల్లిలోని నివాసానికి జగన్ చేరుకుంటారు. కాగా, ఈ రోజు సాయంత్రం ముఖ్య నేతలతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కేటీఆర్

అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చామని, ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో వణుకు మొదలైందని అన్నారు. కుంభకోణాన్ని బహిర్గతం చేశాక అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అన్నారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆరోపించారు. ఫుట్‌బాల్ ఆటకు రూ.10 కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావించే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సింగరేణి టెండర్లలో పారదర్శకత లేదని అన్నారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో కీలక వ్యక్తి సృజన్ రెడ్డి ముఖ్యమంత్రికి బావమరిదేనా, కాదా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలని గవర్నర్‌ను కోరినట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి సోదరులకు ఇదివరకే దోచుకున్నది సరిపోక, హిల్ట్ పాలసీ పేరుతో హైదరాబాద్‌లోని పారిశ్రామిక వాడల్లోని రూ.5 లక్షల కోట్ల విలువైన 9,200 ఎకరాల భూములను కొల్లగొట్టే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కుంభకోణం, హిల్ట్ పాలసీ వంటి ప్రజాధానాన్ని కొల్లగొట్టే ప్రయత్నాలను అడ్డుకోవాలని గవర్నర్‌ను కోరామని అన్నారు.

## ముఖ్యమంత్రి విదేశాల్లో ఉన్న సమయంలో కీలక భేటీ..

# స్పందించిన మల్లు భట్టివిక్రమార్క

ముఖ్యమంత్రి, మంత్రులు అందరూ కలిసి ఒక ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో ఈ భేటీ జరగడం చర్చకు దారి తీసిందని మీడియా ప్రతినిధి ప్రశ్నించగా, మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ, కొందరు పిచ్చివాళ్లు ఏవేవో మాట్లాడుతుంటారని, వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.

## తెలంగాణ వచ్చిన తొలి పదేళ్లలో

# ప్రజల సమస్యలు తీరలేదు: కోమటిరెడ్డి

'కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్' ఆధ్వర్యంలో రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించిన పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాఠశాల ప్రారంభోత్సవ వేదికపై కోమటిరెడ్డి మాట్లాడుతూ... "సరైన విద్య అందితేనే పేదల సమస్యలు తొలగుతాయి. ప్రభుత్వం ఏటా వేల కోట్లు విద్యపై ఖర్చు చేస్తోంది. కానీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదు" అని అన్నారు. బొట్టుగూడ స్కూల్‌ను ఒక మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దుతామని, దేశంలో ఎక్కడా ఇలాంటి ప్రభుత్వ పాఠశాల లేదని, మరెక్కడా కనిపించదని ఆయన గర్వంగా చెప్పారు. స్కూల్‌లో కంప్యూటర్లు, డిజిటల్ బోర్డులు, క్రీడా సదుపాయాలు కల్పించామని వివరించారు. అయితే, విద్యార్థులకు మార్కులు బాగా వస్తున్నా... ఉద్యోగాల సమయంలో అవసరమైన నైపుణ్యాలు (స్కిల్స్) లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. "మన విద్యార్థులు మార్కుల్లో ముందుంటారు. కానీ స్కిల్స్ లేకపోతే ఉద్యోగాలు రావు. ఈ విషయంపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో సంభాషించారు, టీచర్లతో చర్చించారు. బొట్టుగూడ స్కూల్‌ను రాష్ట్రంలోనే అత్యుత్తమ మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దాలని అన్నారు.

## ఫ్రాన్స్ లో తొలి హిందూ దేవాలయానికి శంకుస్థాపన

శతాబ్దాల నాటి హస్తకళా వారసత్వాన్ని, నైపుణ్యాన్ని ఉపయోగించి ఆలయాన్ని నిర్మించనున్నారు. ఆలయ నిర్మాణం కోసం భారతీయ కళాకారులు స్థానిక ఫ్రెంచ్ రాతి పనివారితో కలిసి పనిచేస్తారు. వీరిలో నోట్రే–డామ్ కేథడ్రల్ పునరుద్ధరణలో పాల్గొన్న నిపుణుల బృందం కూడా ఉంది. భారతీయ వాస్తుశిల్ప సంప్రదాయాలను ఫ్రెంచ్ ఇంజినీరింగ్ నైపుణ్యంతో ఏకం చేసి ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ, "భారతదేశం నుంచి మొదటి రాళ్ల రాక ఒక చారిత్రాత్మక మైలురాయి. ప్రతి రాయి వారసత్వం, శ్రద్ధ, ఉద్దేశాన్ని కలిగి ఉంటుంది. ఇది భాగస్వామ్య గౌరవం, సహకారం ద్వారా భారతీయ సంప్రదాయం, ఫ్రెంచ్ ఇంజినీరింగ్ యొక్క ఐక్యతను సూచిస్తుంది" అని తెలిపారు.

## ప్రత్యేక పూజలతో మేడారానికి పగిడిద్దరాజు



ఘనంగా మేడారం తీసుకొస్తున్నారు. పూనుగొండ్ల గ్రామంలో ఉదయం నుంచే పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించగా, కోయ గిరిజనులు సంప్రదాయ వేషధారణలో పగిడిద్దరాజుకు పూజలు చేశారు. పూజల అనంతరం భక్తుల నినాదాల మధ్య ఊరేగింపుగా పగిడిద్దరాజును మేడారం దిశగా తీసుకువస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్క పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజన సంప్రదాయాలు, ఆచారాలకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని మంత్రి తెలిపారు. మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని, ఈ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆమె వెల్లడించారు. కాగా, ఈ నెల 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర వైభవంగా జరుగనుంది. ఈ జాతర కోసం ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రధాన జాతర ప్రారంభానికి ముందే గత కొన్ని రోజులుగా భక్తులు పెద్ద సంఖ్యలో మేడారం జాతరకు చేరుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# వరుసగా 9వసారి బడ్జెట్- చరిత్ర సృష్టించనున్న నిర్మలమ్మ

మొదటి పేజి తరువాయి

అప్పటి నుంచి వరుసగా బడ్జెట్‌లు ప్రవేశపెడుతూ వస్తున్నారు. 2024లో మోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఆర్థిక శాఖ బాధ్యతలు ఆమెకే కొనసాగాయి. ఇప్పటివరకు ఆమె ఎనిమిది బడ్జెట్‌లు ప్రవేశపెట్టగా, 2024 ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్ కూడా ఇందులో భాగమే.

### మొర్జారీ దేశాయ్ రికార్డుకు మరింత దగ్గరగా!

అయితే ఈసారి ప్రవేశపెట్టనున్న తొమ్మిదో బడ్జెట్‌తో ఆమె మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ రికార్డుకు మరింత దగ్గరవుతారు నిర్మలా సీతారామన్ . దేశాయ్ మొత్తం 10 బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన రికార్డు ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. అయితే వరుసగా తొమ్మిది బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన ఘనత మాత్రం నిర్మలా సీతారామన్‌కే దక్కనుంది.

బడ్జెట్ చరిత్రలో ఆసక్తికరమైన విషయాలు

మొదటి బడ్జెట్ : స్వాతంత్ర్యం తర్వాత తొలి కేంద్ర బడ్జెట్‌ను 1947 నవంబర్ 26న దేశ తొలి ఆర్థిక మంత్రి ఆర్.కె. షణ్ముఖం శెట్టి ప్రవేశపెట్టారు. ఎక్కువ బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన నేత : మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధికంగా 10 బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. 1959 నుంచి 1969 మధ్య కాలంలో వివిధ ప్రభుత్వాల్లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ రికార్డు సృష్టించారు. పి.చిదంబరం తొమ్మిది సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. 1996లో మొదటిసారి బడ్జెట్ పెట్టిన ఆయన, యూపీఏ ప్రభుత్వ హయాంలో ఐదు వరుస బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. 2013, 2014లో మరో రెండు బడ్జెట్‌లు సమర్పించారు. ప్రణబ్ ముఖర్జీ ఎనిమిది బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. 1982 నుంచి 1984 వరకు మూడు, 2009 నుంచి 2012 వరకు ఐదు వరుస బడ్జెట్‌లు సమర్పించారు. 1991 నుంచి 1995 వరకు ఐదు వరుస బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. ఆర్థిక సంస్కరణలతో ఈ కాలం చరిత్రలో ప్రత్యేక స్థానం దక్కించుకుంది.

### బడ్జెట్ ప్రసంగాల రికార్డులు

అత్యంత పొడవైన ప్రసంగం : 2020 ఫిబ్రవరి 1వ తేదీన నిర్మలా సీతారామన్ చేసిన బడ్జెట్ ప్రసంగం రెండు గంటల 40 నిమిషాలు సాగి రికార్డు సృష్టించింది. చివరికి రెండు పేజీలు మిగిలి ఉండగానే ప్రసంగాన్ని ముగించారు.

అత్యంత చిన్న ప్రసంగం : 1977లో హీరుభాయ్ ముల్జీభాయ్ పటేల్ చేసిన మధ్యంతర బడ్జెట్ ప్రసంగం కేవలం 800 పదాలతోనే ముగిసింది.

### సమయం, తేదీ మార్పులు

బ్రిటీష్ కాలం నుంచి సంప్రదాయంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టేవారు. లండన్ సమయానికి అనుగుణంగా ఆ విధానం కొనసాగింది. అయితే 1999లో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టే పద్ధతిని ప్రారంభించారు. అప్పటి నుంచి ఇదే సమయం కొనసాగుతోంది. 2017లో మరో కీలక మార్పు చేశారు. బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీని వల్ల ఏప్రిల్ 1 నుంచే కొత్త ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అమలు చేసే అవకాశం ఏర్పడింది. ఈసారి ఆదివారం అయినా కూడా ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు నిర్మలమ్మ.

హల్వా వేడుక

మరోవైపు, ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో నిర్మలా సీతారామన్ మంగళవారం హల్వా వేడుకను నిర్వహించారు. భారత్ లో ఏ మంచి కార్యక్రమం ప్రారంభించినా ముందుగా తీపి పదార్థాలు పంచడం శుభప్రదంగా భావిస్తారు. అందుకే ఏటా బడ్జెట్ కు ముందు సంప్రదాయం ప్రకారం, దిల్లీలోని కేంద్ర ఆర్థిక శాఖ కార్యాలయం– నార్త్ బ్లాక్ లో హల్వా వేడుక చేస్తుంటారు. బడ్జెట్ తయారీ ప్రక్రియలో పాల్గొనే అధికారులకు, సిబ్బందికి ఆ హల్వాను పంచిపెడతారు.

### బడ్జెట్ లాక్ -ఇన్ పీరియడ్

హల్వా వేడుకతో బడ్జెట్ లాక్ –ఇన్ పీరియడ్ ప్రారంభం అవుతుంది. అంటే బడ్జెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది – పార్లమెంట్ లో దానిని ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్ లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, ఇంటెలిజెన్స్ బ్యూరోల నిరంతర పర్యవేక్షణలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. అత్యవసర సమయాల్లో మాత్రం భద్రతా సిబ్బంది సమక్షంలో ఫోన్ చేసుకునే వీలు కల్పిస్తారు.

# యాసిడ్ దాడుల వివరాలను మాకు అందజేయాలి- రాష్ట్రాలు, యూటీలకు సుప్రీంకోర్టు ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

వివరణాత్మక సమాచారాన్ని సమర్పించాలని దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించింది.

పిల్ దాఖలు చేసిన బాధితురాలు

యాసిడ్ దాడి బాధితురాలు, సామాజిక కార్యకర్త షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారిస్తూ సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్?మాల్య బాగ్చి నేతృత్వంలోని ధర్మాసనం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈ ఆదేశాలను జారీ చేసింది. ఈ ఆదేశాలను పాటించడానికి రాష్ట్రాలు, యూటీలకు నాలుగు వారాల గడువును ఇచ్చింది.

### సంవత్సరాల వారీగా డేటా

యాసిడ్ దాడి కేసులపై సంవత్సరాల వారీగా డేటాను సమర్పించాలని రాష్ట్రాలు, యూటీలను సుప్రీంకోర్టు కోరింది. వీటిలో ఛార్జ్ షీట్లు దాఖలైన కేసుల సంఖ్య, అలాగే కోర్టు స్థాయిలో విచారణలో ఉన్న, పెండింగ్?లో ఉన్న కేసుల సంఖ్య గురించి కూడా సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. హైకోర్టులు సహా అప్పీలేట్ కోర్టుల్లో దాఖలైన అప్పీళ్ల సంఖ్య గురించి తెలియజేయాలని పేర్కొంది. అలాగే యాసిడ్ బాధితుల కేసు నిర్దిష్ట వివరాలను, వారి విద్యా నేపథ్యం, ఉద్యోగం, వైవాహిక స్థితి, చికిత్స, పునరావాసం వంటి వివరాలను అందించాలని సుప్రీంకోర్టు కోరింది. అలాగే బాధితులను యాసిడ్ తాగమని బలవంతం చేసిన కేసుల వివరాలను తమకు అందజేయాలని ఆదేశించింది. యాసిడ్ బాధితుల పునరావాస ప్రయత్నాల పరిధి, ప్రభావాన్ని అంచనా వేయడానికి ఈ సమాచారం చాలా ముఖ్యమైనదని విచారణ సందర్భంగా కోర్టు అభిప్రాయపడింది.

### యాసిడ్ దాడి క్రూరమైనది!

ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. యాసిడ్ దాడులను క్రూరమైన దాడిగా అభివర్ణించారు. అటువంటి నేరాలకు పాల్పడేవారిని శిక్షించడానికి ప్రస్తుత చట్టాలు సరిపోకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. యాసిడ్ దాడులకు పాల్పడిన నేరస్థులను శిక్షించడానికి చట్టాన్ని సవరించే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. యాసిడ్ దాడి బాధితులు అంతర్గత గాయాల బారిన పడుతున్నారని షాహీన్ మాలిక్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అటువంటి ప్రాణాంతక దాడుల నుంచి బయటపడిన వారిని దివ్యాంగులుగా గుర్తించేందుకు చట్టబద్ధమైన నిర్వచనాన్ని విస్తరించాలని కోరారు. తద్వారా యాసిడ్ దాడి బాధితులు మెరుగైన పరిహారం, మద్దతు, దీర్ఘకాలిక వైద్య సంరక్షణను పొందేందుకు వీలు కల్పించాలని దేశ అత్యున్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు.

కఠిన చర్యలు తీసుకుంటున్నా ఫలితం లేదు!

యాసిడ్ విక్రేతలకు, దాడులకు పాల్పడిన నేరస్థులకు కఠిన శిక్షలు వేస్తున్నా దేశంలో యాసిడ్ దాడులు ఒక ముఖ్యమైన సమస్యగా కొనసాగుతున్నాయి. అయితే యాసిడ్ దాడుల బాధితులకు పరిహారం, పునరావాసం, ఆ కేసులపై సకాలంలో విచారణపై కోర్టులు సంవత్సరాలుగా పలు ఆదేశాలు జారీ చేస్తున్నాయి. అయితే రాష్ట్రాల్లో వీటి అమలు మాత్రం అంతంత మాత్రంగానే ఉందనే వాదనలు ఉన్నాయి. యాసిడ్ దాడి బాధితులకు చట్టపరమైన, వైద్య, పునరావాసం విషయాల్లో సమగ్ర సమాచారాన్ని సేకరించడం ద్వారా, సుప్రీం కోర్టు వ్యవస్థాగత లోపాలను అంచనా వేయాలని యోచిస్తోంది. అలాగే బలమైన శాసన సంస్కరణల కోసం కృషి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను అదేశాలను జారీ చేసింది. యాసిడ్ దాడుల వివరాలను సంవత్సరాల వారీగా తమకు అందించాలని కోరింది. అలాగే ఛార్జిషీట్లు దాఖలైన కేసుల సంఖ్య గురించి కూడా సమాచారం అందించాలని ఆదేశించింది. కోర్టు స్థాయిలో విచారణలో ఉన్న, పెండింగ్?లో ఉన్న కేసుల సంఖ్య గురించి కూడా సమాచారం ఇవ్వాలని స్పష్టం చేసింది. అందుకు రాష్ట్రాలు, యూటీలకు నాలుగు వారాల గడువు ఇచ్చింది.

# 10 జిల్లాల్లో 201 క్లస్టర్లు - 303 మండలాల్లో ఉద్యానపంటల అభివృద్ధికి ప్రతిపాదనలు

మొదటి పేజి తరువాయి

సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, చాలా వరకు ప్రాజెక్టులు పెండింగులో పెట్టిందని మంత్రులు నిమ్మల, పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని అలాగే తక్కువ నిధులతో త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులను తొలుత చేపట్టాలని సీఎం తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఈ ఏడాదిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. త్వరితగతిన ఇరిగేషన్ ప్రాజెక్టులు: గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గాలేరు–నగరి ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలన్నారు. ఈ దిశగా సుమారు 20కి పైగా ప్రాజెక్టులను అభివృద్ధి చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. మొత్తంగా ఈ ప్రాజెక్టుల ద్వారా కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టు, అలాగే 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీళ్లు అందించవచ్చని అధికారులు సీఎంకు తెలియజేశారు. సీమ ప్రాజెక్టులతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వరకు తీసుకెళ్లవచ్చన్నారు. అప్పుడు పోలవరం–వంశధార నదుల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టవచ్చని సూచించారు. ఈలోగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని ప్రాధాన్యతల వారీగా నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు



సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఉద్యాన ఉత్పత్తుల్లో రాయలసీమ నంబర్?వన్?: ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు అపారంగా పెరిగే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. మొత్తం 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లు, 303 మండలాల్లో ఉద్యాన పంటలను అభివృద్ధి చేసేలా ప్రతిపాదించినట్టు సీఎంకు తెలిపారు. ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మూడేళ్లల్లో 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు విస్తరించేలా ప్రణాళికలు చేపట్టినట్టు వివరించారు. రాయలసీమ ప్రాంతం ఉద్యాన ఉత్పత్తుల విషయంలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉందని, ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్?గా రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాలను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. దుబాయికి చెందిన డీపీ వరల్డ్ సంస్థ ఏపీలో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి సమావేశంలో వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో రాయలసీమ ప్రాంతం ఉద్యాన రంగంలో అభివృద్ధి చెందడానికి ఆస్కారం మెండుగా కన్పిస్తోందని దీనికి అనుగుణంగా ఎకో సిస్టం అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. దీంట్లో భాగంగా అంతర్జాతీయ విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. అలాగే స్థానికంగా ఉద్యాన రంగ అభివృద్ధికి అవసరమైన రూరల్ రోడ్ నెట్ వర్క్, లాజిస్టిక్స్, మార్కెట్ కనెక్టివిటీ, గ్లోబల్ కనెక్టివిటీ వంటి అంశాలపై ఫోకస్ పెట్టాలని సూచించారు. పూర్వోదయ ద్వారా వచ్చే నిధులతో పాటు ఉద్యాన రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సాధించాలని స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోర్ట్ కనెక్టివిటీ, గోదాములు, కోల్డ్ చైన్ తదితర లాజిస్టిక్స్ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రాధాన్యతలు ఇలా: 10 జిల్లాల్లో ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల వివరాలను సమావేశంలో ఖరారు చేశారు. వెలిగొండ, కొరిశపాడు లిఫ్ట్? ఇరిగేషన్? స్కీం, పాలేరు రిజర్వాయర్?, మల్లెమడుగు లిఫ్ట్?–రిజర్వాయర్?, శ్రీ బాలాజీ రిజర్వాయర్?, కుప్పం బ్రాంచ్? కెనాల్? ఈ జాబితాలో ఉన్నాయి. పుంగనూరు బ్రాంచ్? కెనాల్?, మూలపల్లి లిఫ్ట్? ఇరిగేషన్? స్కీం, హంద్రీ–నీవా ప్రధాన కాల్వ పనులు, అట్లూరుపాడు–మెర్లపాక ఎస్–ఎస్ఎల్స్, నీవా బ్రాంచ్ కెనాల్ పనులు, జీడిపల్లి–భైరవానితిప్ప లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రాధాన్యత క్రమంలో పెట్టారు. జీడిపల్లి–అప్పర్? పెన్నార్ ఎత్తిపోతలు, అనంతలో కమ్యూనిటీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులు, పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, కడప, కోడూరు వరకు గాలేరు–నగరి సుజల స్రవంతి, అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్దరణ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయనున్నారు. పశ్చిమ కర్నూలుకు నీళ్లిచ్చేలా వేదవతి–అలగనూరు–గాజులదిన్నె ప్రాజెక్టులు, ఏడు జిల్లాల్లో 1011 మైనర్ ఇరిగేషన్ చెరువుల అభివృద్ధి కూడా ప్రాధాన్యత జాబితాలో ఉన్నాయి.

# మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలి

మొదటి పేజి తరువాయి

"స్వర్గీయ ఎన్టీఆర్ ఏ ముహూర్తంలో పార్టీ స్థాపించారో కానీ, మన బలం, బలగం మన కార్యకర్తలే. పుంగనూరులో నామినేషన్ పత్రాలు లాక్కున్నప్పుడు మీసాలు మెలేసిన అంజిరెడ్డి తాత, మాచర్లలో రక్తమోడుతున్నా పోలింగ్ బూత్?లో నిలబడిన మంజుల, విజయవాడలో కంటిచూపు కోల్పోయినా జై టీడీపీ అన్న చెన్నుపాటి గాంధీ, మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు అని ప్రాణాలు విడిచిన తోట చంద్రయ్య వంటి కార్యకర్తలే నాకు స్ఫూర్తి" అని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు.



### దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్

దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిందే టీడీపీ అని లోకేశ్ గుర్తుచేశారు. "1983లోనే రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తి హక్కు వంటివి ఎన్టీఆర్ తెచ్చారు. ఆయన స్ఫూర్తితో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల బండిలా చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు. దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ ఆయనే. 75 ఏళ్ల వయసులో కూడా ఆయనలో ముగ్గురు 25 ఏళ్ల యువకులు ఉన్నారు. నిత్యం ప్రజల గురించే ఆలోచిస్తారు" అని కొనియాడారు.

### కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు టీం 11

చంద్రబాబు ముందుచూపు వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని లోకేశ్ తెలిపారు. 1995లో ఐటీ గురించి మాట్లాడితే ఎగతాళి చేశారని, కానీ నేడు సైబరాబాద్ వల్లే లక్షలాది కుటుంబాలు బాగుపడ్డాయని అన్నారు. "మన నాయకుడు అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అయితే, కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి 'టీం 11' బ్రాండ్ అంబాసిడర్లు" అంటూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆర్సెలార్ మిట్టల్, గూగుల్ వంటి సంస్థలు ఏపీకి రావడానికి చంద్రబాబుపై ఉన్న నమ్మకమే కారణమన్నారు.

ఒక్క పెన్షన్ లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామని లోకేశ్ తెలిపారు. "దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నాం. వికలాంగులకు రూ.6 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. ఒక్క పెన్షన్లకే ఏడాదికి రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, 150 రోజుల్లో 16 వేల డీఎస్సీ పోస్టుల భర్తీ వంటివి పూర్తిచేశాం" అని వివరించారు.

### చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నేతలపై ఉందని లోకేశ్ సూచించారు. "మనం పనులు చేయడం ఎంత ముఖ్యమో, చేసిన పనులను చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. పెన్షన్ చరిత్రను ప్రజలకు వివరించాలి. రూ.200 ఉన్న పెన్షన్?ను మనమే రూ.2 వేలు చేసి, ఇప్పుడు రూ.4 వేలకు పెంచామని స్పష్టంగా చెప్పాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

### గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో వరకు ఎదగాలి

పార్టీలో అంతర్గత సంస్కరణల ఆవశ్యకతను లోకేశ్ నొక్కిచెప్పారు. "పార్టీలో ప్రతి పదవికి టర్మ్ లిమిట్ ఉండాలి. ఒకే వ్యక్తి ఒక పదవిలో రెండుసార్లు కంటే ఎక్కువ ఉండకూడదు. వారు ప్రమోట్ కావాలి. ఒక సామాన్య గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్?బ్యూరో వరకు ఎందుకు రాకూడదు దీనికోసం పొలిట్‌బ్యూరోలో పోరాడాను" అని తెలిపారు.

### రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉంది

మహానాడులో తీర్మానించిన 'ఆరు శాసనాలను' పార్టీ నాయకులు తప్పనిసరిగా పాటించాలని లోకేశ్ ఆదేశించారు. కార్యకర్తలకే పెద్దపీట వేయాలని, యువతను రాజకీయాల్లోకి ప్రోత్సహించాలని, సామాజిక న్యాయం పాటించాలని, మహిళలను గౌరవించాలని సూచించారు. అన్నదాతకు అండగా నిలుస్తూ, తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు.

## మీ కష్టార్జితాన్ని వెండిలో పెట్టుబడి పెడుతున్నారా? ముందు ఈ విషయాలు తెలుసుకోండి!



ఈ ఏడాది వెండి అద్భుతమైన రాబడిని ఇచ్చి, పెట్టుబడిదారులను ఆకర్షించింది. వెండిలో పెట్టుబడి పెట్టేవారు దాని గత పనితీరును, భవిష్యత్ అవకాశాలను అర్థం చేసుకోవడం ముఖ్యం. డిజిటల్ వెండి, సిల్వర్ ETFల ద్వారా ఎలా పెట్టుబడి పెట్టాలో తెలుసుకోండి. బంగారం, వెండి మన సంప్రదాయంలోనూ, పెట్టుబడికి మంచి మార్గాలుగానూ ఉన్నాయి.

**మీ కష్టార్జితాన్ని వెండిలో పెట్టుబడి పెడుతున్నారా? ముందు ఈ విషయాలు తెలుసుకోండి!**

మీరు వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే ముందుగా ఈ విషయాలు తెలుసుకోవాలి. ఈ సంవత్సరం వెండి తన పెట్టుబడిదారులకు చాలా మంచి, ఆకర్షణీయమైన రాబడిని ఇచ్చింది. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఇప్పుడు వెండిలో పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడుతున్నారు. మన దేశంలో ప్రజలు బంగారం, వెండి రెండింటినీ కొనడం శుభప్రదంగా భావిస్తారు, ప్రతి పండుగ లేదా పెళ్లి సమయంలో బంగారం, వెండిని కొనుగోలు చేస్తారు. అలాగే డబ్బును పెట్టుబడి పెట్టడానికి బంగారం, వెండిని మంచి మార్గంగా భావిస్తారు.ముఖ్యంగా వెండి గురించి మాట్లాడుకుంటే.. ఈ సంవత్సరం వెండి పెట్టుబడిదారులకు చాలా మంచి రాబడిని ఇచ్చింది. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఇప్పుడు వెండిలో పెద్ద ఎత్తున పెట్టుబడి పెడుతున్నారు. గత 9 నెలల్లో వెండి ఎలా అయితే అద్భుతమైన రాబడి ఇచ్చిందో.. అదే కంటిన్యూ అవుతుందా లేదా అనేది తెలుసుకోవడం ముఖ్యం.2011లో వెండి ధర కిలోకు రూ.50,000 ఉండేది. ఈ ధర రెట్టింపు కావడానికి దాదాపు 14 సంవత్సరాలు పట్టింది, అంటే మార్చి 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ.1 లక్షకు చేరుకుంది. అలాంటి పరిస్థితిలో వెండి ధర మొదటిసారి రెట్టింపు కావడానికి 14 సంవత్సరాలు పట్టింది. మార్చి 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ.1 లక్ష ఉండేది. డిసెంబర్ 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ.2 లక్షలు పెరిగింది, అంటే వెండి ధర దాదాపు 9 నెలల్లో రెట్టింపు అయింది. మీరు 9 నెలల క్రితం వెండిలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, మీ డబ్బు ఈరోజు రూ.2 లక్షలు అయ్యేది.మీరు వెండిలో పెట్టుబడి పెట్టాలనుకుంటే, మీరు డిజిటల్ వెండి, వెండి %జుఖీ%ల ద్వారా వెండిలో పెట్టుబడి పెట్టవచ్చు. సిల్వర్ %జుఖీ% అనేది స్వచ్ఛమైన వెండిలో అంటే 99.9 శాతం స్వచ్ఛత లేదా వెండి సంబంధిత సాధనాలలో పెట్టుబడి పెట్టే ఒక రకమైన మ్యూచువల్ ఫండ్. అటువంటి పరిస్థితిలో, మీరు ఇక్కడ వెండిలో పెట్టుబడి పెట్టవచ్చు. అదే సమయంలో డిజిటల్ వెండిలో, మీరు డిజిటల్‌గా వెండిని కొనుగోలు చేసి, మీ అవసరాలకు అనుగుణంగా అమ్మవచ్చు. మీరు ఫిన్‌టెక్ యాప్‌ని ఉపయోగించి డిజిటల్ వెండిని సులభంగా కొనుగోలు చేయవచ్చు, అమ్మవచ్చు

## రూ.1 లక్ష పెట్టుబడితో రూ. 3 లక్షల సంపాదన.. ఎప్పటికీ డిమాండ్ తగ్గని వ్యాపారం!



వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 100 మంది రైతులు ఈ నమూనాకు అనుసంధానించబడి, వారి వద్ద ఉన్న ఆవు పేడ నుండి వర్మీకంపోస్ట్ తయారు చేస్తే, ఈ యూనిట్‌ను సుమారు లక్ష రూపాయల ప్రారంభ పెట్టుబడితో ప్రారంభించవచ్చు. నలుగురు..

**రూ.1 లక్ష పెట్టుబడితో రూ. 3 లక్షల సంపాదన.. ఎప్పటికీ డిమాండ్ తగ్గని వ్యాపారం!**

వ్యవసాయం, పశుపోషణలో నిమగ్నమైన రైతులు సాధారణంగా పాల ఉత్పత్తిని తమ ప్రధాన ఆదాయ వనరుగా భావిస్తారు. అయితే పాల ఉత్పత్తి వాతావరణం, జంతువు ఆరోగ్యం, దాని వయస్సుపై ఆధారపడి ఉంటుంది. కొన్నిసార్లు, పాల ఉత్పత్తి తగ్గుతుంది లేదా పూర్తిగా ఆగిపోతుంది. దీనివల్ల రైతులు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటారు. కానీ తరచుగా పనికిరానిదిగా పరిగణించే ఆవు పేడ రైతులకు లక్షలాది ఆదాయాన్ని ఆర్జిస్తుందని మీకు తెలుసా? ఈ వ్యాపారం గురించి తెలుసుకుందాం.జంతు శాస్త్రవేత్త డాక్టర్ రాంపాల్ మాట్లాడుతూ, ఆవు పేడ లభ్యత ఏడాది పొడవునా దాదాపు ఒకే విధంగా ఉంటుందని అన్నారు. ఆవు పేడను పొలాలకు నేరుగా వేయడం వల్ల నేలకు హాని కలుగుతుంది. అయితే మార్కెట్లో సేంద్రియ ఎరువుల ధర నిరంతరం పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో రైతులు ఆవు పేడ నుండి వర్మీకంపోస్ట్ తయారు చేయడం ద్వారా రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. దానిని వారి స్వంత వ్యవసాయానికి ఉపయోగించడం, మార్కెట్లో అమ్మడం

**వ్యాపార ఆలోచనను అర్థం చేసుకోండి:**

వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 100 మంది రైతులు ఈ నమూనాకు అనుసంధానించబడి, వారి వద్ద ఉన్న ఆవు పేడ నుండి వర్మీకంపోస్ట్ తయారు చేస్తే, ఈ యూనిట్‌ను సుమారు లక్ష రూపాయల ప్రారంభ పెట్టుబడితో ప్రారంభించవచ్చు. నలుగురు నుండి ఐదుగురు కార్మికులను నియమించడం ద్వారా మొత్తం వ్యవస్థను సులభంగా నిర్వహించవచ్చు. అలాగే ఒక కార్మికుడికి 10,000 రూపాయల చొప్పున నలుగురికి 40,000 రూపాయలు శ్రమకు ఖర్చు చేయవచ్చు. 100 ఆవుల నుండి ఉత్పత్తి చేయబడిన వర్మీకంపోస్ట్ వార్షికంగా సుమారు 3 లక్షల రూపాయల టర్నోవర్‌ను ఉత్పత్తి చేస్తుంది.ఈ వ్యాపార ఆలోచన గురించి నేర్చుకుంటున్న డాక్టర్ వికాస్ కుమార్, ఎవరైనా రైతుల సమూహాన్ని ఏర్పాటు చేస్తే లేదా మోడల్ కింద పనిచేస్తే, నెలకు 250,000 నుండి 300,000 రూపాయల వరకు సంపాదించడం సాధ్యమవుతుందని వివరిస్తున్నారు. వర్మీకంపోస్ట్‌కు డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది, మార్కెట్ సరఫరా దానిని తీర్చలేకపోతుంది. సేంద్రీయ వ్యవసాయం పెరుగుతున్న కొద్దీ, భవిష్యత్తులో దీనికి డిమాండ్ పెరుగుతుంది.

## పాత స్ప్లెండర్‌ను ఎలక్ట్రిక్‌గా మార్చుకోండి.. కిట్ కేవలం రూ.35,000కే.. రేంజ్ ఎంతో తెలుసా?



పాత హీరో స్ప్లెండర్ బైక్ యజమానులకు శుభవార్త! కిట్ కేవలం రూ.35,000కే మీ బైక్‌ను ఎలక్ట్రిక్‌గా మార్చుకోవచ్చు. గోగో ఏ1 సంస్థ ఆర్టీవో ఆమోదిత కన్వర్షన్ కిట్‌ను రూపొందించింది. ఇది ఒకసారి ఛార్జ్ చేస్తే 151 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. పెట్రోల్ ఖర్చుల నుండి ఉపశమనం పొందడానికి ఇది ఆర్థికంగా, పర్యావరణపరంగా మంచి ఎంపిక. భారతదేశంలో దశాబ్దాలుగా అనేక కుటుంబాలకు హీరో స్ప్లెండర్ బైక్ నమ్మకమైన వాహనంగా ఉంది. ఇప్పుడు ఆర్టీవో ఇచ్చిన కొత్త అనుమతితో, పాత స్ప్లెండర్ బైకులను ఎలక్ట్రిక్‌గా మార్చుకునే అవకాశం వచ్చింది. గోగో ఏ1 అనే సంస్థ స్ప్లెండర్ మోడల్స్ కోసం ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ కన్వర్షన్ కిట్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఆర్టీవో ఆమోదిత కిట్ సహాయంతో మీ పెట్రోల్ బైక్‌ను కిట్ ధర కేవలం రూ.35,000కే పూర్తిస్థాయి ఎలక్ట్రిక్ వాహనంగా మార్చుకోవచ్చు. అయితే మీ పాత బైక్ లో ఈ కిట్ ను అమర్చిన తర్వాత బైక్ ధర ఇంకా ఎక్కువగా ఉంటుందని గుర్తించుకోండి. ఈ ధర కేవలం కిట్ ధర మాత్రమే. ఈ కిట్ ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 151 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. ఇది రోజువారీ ప్రయాణాలకు, ఎక్కువ దూరాలకు కూడా అనుకూలంగా ఉంటుంది కొత్త ఎలక్ట్రిక్ బైక్ కొనడానికి లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా, తక్కువ ఖర్చుతో మీ పాత బైక్‌ను అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. ఈ మార్పిడి పెట్రోల్ ఖర్చులను తగ్గించడమే కాకుండా, పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గిస్తుంది. గోగో ఏ1 దేశవ్యాప్తంగా 50కి పైగా ఫ్రాంచైజీలను ఏర్పాటు చేసి ఇన్‌స్టాలేషన్, సర్వీసింగ్ వంటి సేవలను అందిస్తోంది. అయితే భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ద్విచక్ర వాహనాల్లో హీరో స్ప్లెండర్, స్ప్లెండర్ ప్లస్ బైకులు అగ్రస్థానంలో నిలుస్తాయి. దశాబ్దాలుగా లక్షలాది కుటుంబాలకు ఇవి నమ్మకమైన ప్రయాణ సాధనాలుగా ఉన్నాయి, వాటి మన్నిక, మైలేజ్ కారణంగా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నాయి. అయితే పెరుగుతున్న పెట్రోల్ ధరలు, ఈ పాత బైక్ యజమానులకు ఒక శుభవార్త అందింది.

## డిసెంబర్ 31 లాస్ట్ డేట్.. ఆలోపు ఈ ఒక్క పని చేయకపోతే మీరు డబ్బులు పోగొట్టుకునే ఛాన్స్..



డిసెంబర్ 31 లాస్ట్ డేట్.. ఆలోపు ఈ ఒక్క పని చేయకపోతే మీరు డబ్బులు పోగొట్టుకునే ఛాన్స్..కొత్త సంవత్సరం కొద్ది రోజుల్లో వచ్చేస్తోంది. దీంతో ఈ సంవత్సరంలో ఆర్థికంగా పూర్తి చేయాల్సిన పెండింగ్ పనులు చాలానే ఉన్నాయి. అందులో ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైలింగ్ ఒకటి. డిసెంబర్ 31లోపు మీరు దాఖలు చేయకపోతే భారీగా నష్టపోవాల్సి ఉంటుంది. పూర్తి వివరాలు..

**డిసెంబర్ 31 లాస్ట్ డేట్.. ఆలోపు ఈ ఒక్క పని చేయకపోతే మీరు డబ్బులు పోగొట్టుకునే ఛాన్స్..**

డిసెంబర్ 31 వచ్చేస్తోంది. ఇంకో వారం రోజుల్లో ఈ ఏడాది ముగియనుంది. ఏడాది ముగిసేలోపు మన ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కొన్నింటికి గడువు ముగుస్తోంది. ఈ లోపు మీరు ఆ పనులు చేయకపోతే చాలా నష్టపోవాల్సి ఉంటుంది. మీకు రావాల్సిన డబ్బులను మీరు చేతులారా పోగొట్టుకున్నవారు అవుతారు. ఈ ఏడాది ముగియడానికి ఇంకా 8 రోజులు మాత్రమే మిగిలి ఉంది. మీరు ఉద్యోగులు లేదా వ్యాపారులు అయితే ఈ ఒక్క పని తప్పనిసరిగా చేయాల్సిందే. లేకపోతే కేంద్ర ప్రభుత్వం నుంచి మీకు రావాల్సిన డబ్బులు ఎప్పటికీ రావు. అదేంటంటే.. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్.

**డిసెంబర్ 31తో గడువు ముగింపు**

ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేయడానికి డిసెంబర్ 31 వరకు మాత్రమే గడువు ఉంది. ఆలస్య రుసుం చెల్లించి మీరు ఆ గడువులోగా ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఆ తర్వాత మీరు ఫైల్ చేసినా కేంద్ర ప్రభుత్వం నుంచి వాపసు పొందలేరు. మీకు రావాల్సిన డబ్బులు ప్రభుత్వానికే వెళ్తాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటర్న్ ఇంకా ఫైల్ చేయకపోతే వెంటనే ఆ పని చేయండి. దీని వల్ల మీరు కట్టిన ట్యాక్స్ మనీ తిరిగి పొందుతారు. లేకపోతే మీకు నష్టమే.

**సెప్టెంబర్‌తో ముగిసిన గడువు**

ఎలాంటి ఛార్జీలు లేకుండా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్(%ఐ=%) దాఖలు చేయడానికి సెప్టెంబర్ 16 వరకు కేంద్ర ప్రభుత్వం గడువు ఇచ్చింది. ఆ తర్వాత డిసెంబర్ 31 వరకు లేట్ ఛార్జీలు చెల్లించి ఐటీఆర్ దాఖలు చేసుకోవచ్చు. ఈ గడువు తర్వాత మీరు ఇక ట్యాక్స్ అమౌంట్‌ను క్లెయిమ్ చేసుకోరు. రూ.5 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్నవారు రూ.వెయ్యి ఆలస్య రుసుం చెల్లించి దాఖలు చేయాలి. ఇక అంతకంటే ఎక్కువ ఇన్‌కమ్ ఉన్నవారు రూ.5 వేలు లేట్ ఫీజు చెల్లించాలి.

**వీటిని రెడీ చేసుకోండి**

ఐటీఆర్ దాఖలు చేయడానికి ముందుగా ఫారం 16, 26%AS ఫారంలను సిద్ధం చేసుకోవాలి. ఇక బ్యాంక్ స్టేట్మెంట్స్, ఎల్ఐసీ, పీపీఎఫ్ లాంటి పెట్టుబడి ఆధారాలు, ఇంటి రెంట్, లోన్ రసీదులు, బ్యాంక్ వడ్డీ సర్టిఫికేట్స్ వంటివి రెడీగా ఉంచుకోవాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ వెబ్‌సైట్ incometax.govకివెళ్లి ఈఫైలింగ్‌పై క్లి చేసి పాన్ వివరాలు ఇవ్వాలి. మీ ఆదాయానికి తగ్గట్లు అప్లికేషన్ ఫారంను పూర్తి చేసి సబ్మిట్ చేయాలి. రిటర్న్ దాఖలు చేసి 30 రోజుల్లోపే ఆధార్ ఓటీపీ, నెట్ బ్యాంకింగ్, డీ అకౌంట్ల వాటిని వెరిఫికేషన్ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తి చేస్తేనే మీరు రిటర్న్ పొందగలిగే అవకాశం ఉంటుంది.

## షాకింగ్ న్యూస్.. ఒకేసారి రూ.2 వేలకుపైగా పెరిగిన బంగారం ధర.. ఇక కొనడం కష్టమే







బంగారం, వెండి ధరలు మంగళవారం భారీగా పెరిగాయి. తులం బంగారం లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది. ఇక వెండి ధర రికార్డు స్థాయిలో పెరుగుతోంది. సోమవారం నుంచి బంగారం ధరలకు బ్రేకులు పడటం లేదు. భారీ స్థాయిలో పెరుగుతూ షాక్ ఇస్తున్నాయి.బంగారం ధరలు సోమవారం నుంచి భారీగా పెరుగుతున్నాయి. ఎవరూ ఊహించని స్థాయిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఏకంగా వేలకు వేలు పెరుగతూ కొనుగోలు చేసేవారికి షాక్ ఇస్తున్నాయి. సోమవారం రూ.వెయ్యి వరకు పెరిగిన గోల్డ్ రేటు.. మంగళవారం ఏకంగా రూ.2400 పెరిగింది. తులం బంగారం రూ.లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల్లో మంగళవారం గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో చూద్దాం.బంగారం ధరలు సోమవారం నుంచి భారీగా పెరుగుతున్నాయి. ఎవరూ ఊహించని స్థాయిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఏకంగా వేలకు వేలు పెరుగతూ కొనుగోలు చేసేవారికి షాక్ ఇస్తున్నాయి. సోమవారం రూ.వెయ్యి వరకు పెరిగిన గోల్డ్ రేటు.. మంగళవారం ఏకంగా రూ.2400 పెరిగింది. తులం బంగారం రూ.లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల్లో మంగళవారం గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో చూద్దాం.

హైదరాబాద్‌లో ఇవాళ 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రూ.1,38,550గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,36,150గా ఉంది. నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ.2400 పెరిగింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,27,000గా వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ.1,24,800గా ఉంది. నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ.2200 పెరిగింది.విజయవాడలో 24 క్యారెట్ల తులం బంగారం రూ.1,38,550గా ఉంది. సోమవారం రూ.1,36,150 వద్ద ఉండగా.. నిన్నటితో పోలిస్తే రూ.2,400 పెరిగింది. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,27,000 వద్ద కొనసాగుతోంది. ఇక విశాఖపట్నంలో కూడా ఈ ధరలే కొనసాగుతున్నాయి.

## డిసెంబర్ 31 వరకే డెడ్‌లైన్.. ఇది చేయకపోతే కొత్త ఏడాదిలో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు..




2025వ సంవత్సరం ముగుస్తుండటంతో అందరీ నోట ఒకేమాట. కొత్త ఏడాదిని ఎలా సెలబ్రేట్ చేసుకోవాలి? అనే మాటలే వినిపిస్తున్నాయి. కానీ ప్రభుత్వాలు విధించిన డెడ్ లైన్ ప్రకారం మీరు కొన్ని పనులు చేయకపోతే కొత్త ఏడాదిలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి ఉంటుంది. అదేంటో ఇప్పుడు చూద్దాం.

**డిసెంబర్ 31 వరకే డెడ్‌లైన్.. ఇది చేయకపోతే కొత్త ఏడాదిలో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు.. ఒకసారి చెక్ చేస్కోండి**

ఇండియాలో ఏ ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించాలన్నా పాన్ కార్డు అనేది అవసరం. ఇది లేకుండా మనం ఎలాంటి ఆర్థిక లావాదేవీలు చేయలేము. అంతేకాకుండా అలాంటి సేవలు కూడా పొందలేము. దేశంలో ఆర్థిక వ్యవహారాలకు పాన్ కార్డు అనేది తప్పనిసరి. బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడం దగ్గర నుంచి జీతం అందుకునే వరకు ఇలా పాన్ కార్డు అనేది ప్రతీదానికి ఉపయోగపడుతుంది. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు అందరికీ పాన్ కార్డు అవసరమే. ఆర్థిక విషయాలకే కూడా ఇది ప్రభుత్వ పథకాలు, ఇతర సేవలు పొందేందుకు ఓ గుర్తింపు పత్రంగా కూడా ఉపయోగపడుతుంది.పాన్ కార్డులను దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవడాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇందుకోసం డిసెంబర్ 31 వరకు డెడ్ లైన్ విధించింది. ఆలోపు ఆధార్‌తో పాన్‌ను లింక్ చేసుకోనివారు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఇందుకు కేంద్రం అనేకసార్లు గడువు పొడిగించింది. ఈ సారి డెడ్ లైన్ పొడిగించే అవకాశం లేదని వార్తలు వినిపిస్తున్నాయి. అప్పటికీ చేసుకోవారిపై కఠిన చర్యలకు ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్స్ రెడీ అవుతోంది. పాన్ కార్డును రద్దు చేయడం లేదా ఇనాక్టివ్ చేయడం లాంటివి చేయనుందని తెలుస్తోంది.

**బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు**

ఒకవేళ మీరు ఆధార్‌తో లింక్ చేయకపోతే పాన్ కార్డు రద్దవుతుంది. దీని వల్ల మీరు బ్యాంకింగ్ సేవలు ఉపయోగించుకోలేరు. కొత్త బ్యాంక్ అకౌంట్ తీసుకోవాలన్నా మీకు కుదరదు. డెబిట్, క్రెడిట్ కార్డులు, డీ మ్యాట్ అకౌంట్, లోన్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయడం, బీమా ప్రీమియం చెల్లింపులు వంటి సేవలు పొందలేరు,. అలాగే మీరు ఏదైనా కంపెనీలో ఉద్యోగం చేస్తుంటే జీతం పొందటంలో ఇబ్బందులు ఎదురుకావొచ్చు. ఇదే కాకుండా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ దాఖలు చేయలేరు. ఒకవేళ ముందే మీరు ఐటీఆర్ దాఖలు చేసి ఉన్నా.. ఇప్పుడు ఆ డబ్బులు పొందలేరు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదు ట్రాన్సక్షన్లు చేయలేరు. ఇక స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టలేరు. అలాగే విదేశీ పర్యటన సమయంలో హోటళ్లు, రెస్టారెంట్లలో బిల్లు చెల్లింపులు చేయలేరు. మీ పాన్ కార్డు రద్దయితే ఒకరకంగా మీరు ఆర్థికంగా ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించలేరు.

## బంగారం ధర రూ.3 లక్షల మార్కును దాటుతుందా? అమెరికన్ ఆర్థికవేత్త షాకింగ్ కామెంట్స్!



అమెరికన్ స్టాక్ మార్కెట్‌లో ప్రముఖ సూచిక అయిన ఎస్‌అండ్‌పి 500 ఇండెక్స్ కూడా ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం న్యూయార్క్‌లోని కామెక్స్‌లో అంతర్జాతీయ మార్కెట్ బంగారం ధర ఔన్సుకు 4400గా ఉంది. డిసెంబర్..అమెరికన్ ఆర్థికవేత్త, అనుభవజ్ఞుడైన మార్కెట్ వ్యూహకర్త ఎడ్ యార్దేని బంగారం ధరల గురించి పెద్ద ప్రకటన చేశారు. ఈ దశాబ్దం చివరి నాటికి బంగారం ధరలు గణనీయంగా పెరుగుతాయని యార్దేని అంచనా వేశారు. సీఎన్‌బీసీ టీవీ నివేదిక ప్రకారం.. 2029 నాటికి అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఔన్సుకు 10,000కి చేరుకోవచ్చని యార్దేని రీసెర్చ్ అధ్యక్షుడు ఎడ్ యార్దేని అన్నారు. అమెరికన్ స్టాక్ మార్కెట్‌లో ప్రముఖ సూచిక అయిన ఎస్‌అండ్‌పి 500 ఇండెక్స్ కూడా ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం న్యూయార్క్‌లోని కామెక్స్‌లో అంతర్జాతీయ మార్కెట్ బంగారం ధర ఔన్సుకు 4400గా ఉంది. డిసెంబర్ 22న బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అదే 23న భారీగా పెరిగింది. ఈ పెరుగుదలకు కారణం యూఎస్ ఫెడరల్ రిజర్వ్ సమీప భవిష్యత్తులో వడ్డీ రేటును తగ్గిస్తుందనే అంచనా. బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి ఎంపికగా పరిగణిస్తారు. డాలర్ బలహీనపడటం కూడా బంగారం ధరలు పెరగడానికి ఒక కారణమని భావిస్తారు. 2025లో బంగారం ధరలు 67 శాతం పెరిగాయి.

**బంగారం రూ.3 లక్షలకు చేరుతుందా?**

అంతర్జాతీయంగా బంగారం ధర ఔన్సుకు %వి%4410. ఈ దశాబ్దం చివరి నాటికి బంగారం ధర ఔన్సుకు 10,000కి చేరుకుంటే, బంగారం ధర 127 శాతం పెరగవచ్చు. అంటే బంగారం ధర రెండున్నర రెట్లు పెరగవచ్చు. భారత మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే, %వీజశ%లో బంగారం రేటు రూ. 135890. 2029 నాటికి ఇది 127 శాతం పెరిగితే, రేటు రూ. 3.08 లక్షలు అవుతుంది. యార్దేని ప్రకారం.. బంగారంలో పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యం. ఎందుకంటే బంగారం ధరలు పెరిగినప్పుడల్లా బంగారం పెట్టుబడిదారులకు ఆశించిన దానికంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. యార్దేనికి స్టాక్ మార్కెట్‌కు కూడా సానుకూల అంచనా ఉంది. ఎస్‌అండ్‌పి 500 ఇండెక్స్ 7700కి చేరుకోవచ్చని ఆయన అంచనా వేశారు.

**ఈరోజు బంగారం ధరలు:**

బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం వెండిపై ఏకంగా రూ. 4000 పెరిగి ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,23,000 వద్ద కొనసాగుతోంది. ఇక బంగారం ధర రూ.2400 పెరిగి తులం ధర రూ.1,38,550 వద్దకు చేరుకుంది.

## ఆధార్ - మొబైల్ నంబర్ అప్డేట్‌పై UIDAI కీలక ప్రకటన

ఆధార్ - మొబైల్ నంబర్ అప్డేట్ పై యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది.



ఆధార్ - మొబైల్ నంబర్ అప్డేట్ పై యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. త్వరలోనే ఏ ప్రదేశం నుంచైనా ఆధార్ - మొబైల్ నంబర్ ను అప్డేట్ చేసుకునేలా కొత్త వ్యవస్థను తీసుకురానున్నట్లు తెలిపింది. ఆధార్ సర్వీసులను మరింత ఈజీగా ఉపయోగించుకునేందుకే దీనిని అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపింది. ఈ కొత్త సేవను 2026 జనవరి 28న అధికారికంగా ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. దే వేడుకల సందర్భంగా ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. దీని ద్వారా కోట్లాది ఆధార్ వినియోగదారులకు మరింత సులభంగా సేవలు లభించనున్నాయి.

### ఎక్కడైనా.. ఎప్పుడైనా

ఇప్పటి వరకు మొబైల్ నంబర్ మార్పు కోసం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్లకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. కొత్త విధానంతో ఆ అవసరం తగ్గనుంది. ఆధార్ దారులు తమకు అనుకూలమైన సమయంలో, అనుకూలమైన చోట నుంచే మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేసుకునే అవకాశం లభించనుంది. దీంతో ఓటీపీ ఆధారిత ధృవీకరణ, ఆధార్ ఆథెంటికేషన్, ప్రభుత్వ పథకాల లబ్ధి వంటి సేవల్లో ఎలాంటి అంతరాయం ఉండకుండా సులభంగా ఉపయోగించుకోవచ్చు.

### డిజిటల్ సేవలకు మరింత ఊతం

ఆధార్‌కు సరైన మొబైల్ నంబర్ లింక్ అయి ఉండటం బ్యాంకింగ్, సబ్సిడీలు, ఆన్‌లైన్ ప్రభుత్వ సేవలకు ఎంతో కీలకం. ఈ కొత్త సౌకర్యం వల్ల భారత్‌లో డిజిటల్ వ్యవస్థ మరింత బలపడనుందని భావిస్తోంది. ముఖ్యంగా వృద్ధులు, దూర ప్రాంతాల్లో నివసించే వారు, డిజిటల్ సేవలను ఎక్కువగా వినియోగించే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది.

### ఆధార్ యాప్ కీలక పాత్ర

ఈ కొత్త సదుపాయం అమలులో ఆధార్ మొబైల్ యాప్ కీలక పాత్ర పోషించనుంది. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ యాప్ స్టోర్‌లో అందుబాటులో ఉన్న ఆధార్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచిస్తోంది. ఈ యాప్ ద్వారా భద్రంగా, సులభంగా ఆధార్‌కు సంబంధించిన సేవలను పొందవచ్చు.

### డిజిటల్ ఇండియాకు మరో అడుగు

ఈ కొత్త మొబైల్ అప్‌డేట్ సౌకర్యంతో ఆధార్ సేవలు మరింత సమగ్రంగా, ప్రజలకనుగుణంగా మారనున్నాయి. పౌరులకు డిజిటల్ సేవలు మరింత సులభంగా అందించాలన్న లక్ష్యంలో ఇది మరో కీలక అడుగుగా భావిస్తున్నారు.

## పెగులా సంచలనం..

## డిఫెండింగ్ చాంపియన్ కీస్ నిష్క్రమణ



ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సంచలనం నమోదైంది. ఉమెన్స్ సింగిల్స్ డిఫెండింగ్ చాంపియన్ మాడిసన్ కీస్ పోరాటం ముగిసింది. ప్రీక్వార్టర్స్‌లో ఈ అమెరికా క్రీడాకారిణికి మరో అమెరికా అమ్మాయే అయిన పెగులా షాకిచ్చింది. సోమవారం జరిగిన నాలుగో రౌండ్‌లో కీస్‌ను 3-6, 4-6 తేడాతో పెగులా మట్టికరిపించింది. గంటా 18 నిమిషాలపాటు జరిగిన మ్యాచ్‌లో పెగులాదే స్పష్టమైన ఆధిపత్యం. తొలి సెట్‌లో వరుసగా మూడు గేములు నెగ్గి పట్టు బిగించిన ఆమె అదే జోరులో తొలి సెట్‌ను అలవోకగానే నెగ్గింది. రెండు సెట్‌లో అదే దూకుడు కొనసాగించిన పెగులా 4-1తో లీడ్‌లో నిలిచింది. ఆ తర్వాత కీస్ వరుసగా రెండు గేములు నెగ్గి పోటీలోకి వచ్చేలా కనిపించినా పెగులా ముందు నిలువలేకపోయింది. కీస్ 6 డబుల్ ఫాల్ట్స్, 28 అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకుంది. ఆమె తప్పిదాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగిన పెగులా నాలుగు సార్లు బ్రేక్ పాయింట్ సాధించడం ఆమె గెలుపు సులభతరం చేసింది.

### స్వైటెక్ హవా

మరో టైటిల్ ఫేవరెట్ క్రీడాకారిణి స్వైటెక్ కూడా క్వార్టర్ ఫైనల్స్‌లో అడుగుపెట్టింది. నాలుగో రౌండ్‌లో ఆస్ట్రేలియాకు చెందిన ఇంగ్లిస్‌ను 0-6, 3-6 తేడాతో ఓడించింది. 22 విన్నర్లతో విరుచుకపడిన స్వైటెక్ మ్యాచ్‌లో హవా ప్రదర్శించింది. ఐదు సార్లు ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసి విజయకేతనం ఎగరవేసింది. ఇంగ్లిస్ ఆమెకు కనీసం పోటీ ఇవ్వలేకపోయింది. కజకస్థాన్ క్రీడాకారిణి రిబాకినా కూడా ముందంజ వేసి టైటిల్ రేసులోకి వచ్చింది. నాలుగో రౌండ్‌లో రిబాకినా 6-1, 6-3 తేడాతో బెల్జియంకు చెందిన మెర్టెన్స్‌పై ఏకపక్ష విజయం సాధించింది. అయితే, క్వార్టర్స్‌లో ఆమె కఠిన ప్రత్యర్థి స్వైటెక్‌తో తలపడనుంది.

### క్వార్టర్స్‌కు సిన్నర్

పురుషుల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ జెన్నిక్ సిన్నర్ టైటిల్ దిశగా దూసుకెళ్తున్నాడు. క్వార్టర్ ఫైనల్స్‌లో అడుగుపెట్టాడు. నాలుగో రౌండ్‌లో సిన్నర్ 6-1, 6-3, 7-6(7-2) తేడాతో ఇటలీకే చెందిన లూసియానో డార్డేరిపై విజయం సాధించాడు. సిన్నర్‌కు మూడో సెట్‌లో మాత్రమే ప్రత్యర్థి నుంచి పోటీ ఎదురైంది. తొలి రెండు సెట్లను అలవోకగానే నెగ్గిన అతను మూడో సెట్‌ను టై బ్రేకర్‌లో గెలిచాడు. దిగ్గజ టెన్నిస్ ప్లేయర్ నోవాక్ జకోవిచ్ కూడా క్వార్టర్స్‌కు చేరుకున్నాడు. నాలుగో రౌండ్‌లో తన ప్రత్యర్థి మెన్సిక్ తప్పుకోవడంతో జకోకు వాకోవర్ ద్వారా ముందంజ వేశాడు.మరో ఇటలీ ప్లేయర్ ముసెట్టి, అమెరికా ఆటగాడు షెల్టన్ కూడా క్వార్టర్స్‌కు చేరుకున్నారు.

## వివో నుంచి కొత్త 5 ఫోన్.. స్పెషల్లీ మేడ్ ఫర్ ఫొటో లవర్స్

**తాజాగా వివో మార్కెట్లోకి కొత్త 5స్మార్ట్ మొబైల్ ను తీసుకురానుంది. స్పెషల్ గా ఫొటోలు, వీడియోలు తీసుకునే వారికోసం మూడు కెమెరాలను బెస్ట్ మెగా పిక్సెల్స్ తో అందిస్తోంది.**

లైట్ వెయిట్ మొబైల్స్ లిస్టులో వివో బ్రాండ్ మొబైల్స్ ముందు వరుసలో ఉంటాయనడంలో సందేహం లేదు. ఆండ్రాయిడ్ అప్డేట్స్, మొబైల్ ఆపరేటింగ్ కూడా చాలా ఈజీ. కాకపోతే కెమెరా క్వాలిటీగా కావాలనుకుంటే కాస్త రేటెక్కువ పెట్టి మంచి ఫీచర్స్ ఉన్న మొబైల్ ను తీసుకోవాలి. ధర విషయంలో వివో అస్సలు కాంప్రమైజ్ అవ్వదు. మొబైల్ ఛార్జింగ్, వాయిస్ కాల్స్, వీడియో కాల్స్.. అన్నింటా ది బెస్ట్ గా ఉంటుంది. తాజాగా వివో మార్కెట్లోకి కొత్త 5స్మార్ట్ మొబైల్ ను తీసుకురానుంది. స్పెషల్ గా ఫొటోలు, వీడియోలు తీసుకునే వారికోసం మూడు కెమెరాలను బెస్ట్ మెగా పిక్సెల్స్ తో అందిస్తోంది. జైస్ పార్ట్నర్ షిప్ తో ఎఆజశీ 200 మొబైల్ ను ధర, ఫీచర్లు, ఇతర వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఫోన్ న 6.67 అంగుళాలతో ఫుల్ హెచ్ డీ ప్లస్ అమోల్డ్ డిస్ ప్లేతో రూపొందించారు. 120ఓరిఫ్రెష్ రేటు, 5000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, 10 సపోర్ట్ ఉంటుంది. 3.73 గిగాహెడ్జ్ ఆక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 9400 ప్రాసెసర్, ఐపీ 68, ఐపీ 69 రేటింగ్ తో డస్ట్, వాటర్ రెసిస్టెన్స్ కూడా ఉంది. అంతేకాదు.. గ్లాస్ అల్యూమినియం ఫ్రేమ్ బాడీతో ఈ ఫోన్ మార్కెట్లోకి విడుదల చేయనుంది. కెమెరా విషయానికొస్తే.. ఈ ఫోన్లో మూడు కెమెరాలను 50 ఎంపీతో తీసుకొస్తున్నారు. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ తో 50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 50 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్, 50 ఎంపీ పెరిస్కోప్ సెన్సర్ ను అమర్చారు. 100 వరకూ హైపర్ జూమ్, 20 వరకూ మాక్రోషాట్స్ తీస్కోవచ్చు. ఫ్రంట్ కెమెరాను 32 ఎంపీతో ఇచ్చారు. 4, 60 తో వీడియోలు రికార్డ్ చేయొచ్చు. బ్యాటరీ మాత్రం కొత్తగా మార్కెట్లోకి రానున్న రియల్ మీ, ఎంఐ ఫోన్లను బీట్ చేయలేకపోయిందనే చెప్పాలి. 6200మెూష్ట బ్యాటరీ, 90ఔ ఫాస్ట్ ఛార్జింగ్, 40ఔ వైర్ లెస్ ఫాస్ట్ ఛార్జింగ్ కూడా ఉంది. ఈ బ్యాటరీతో 35 గంటలపాటు యూట్యూబ్ ప్లేబ్యాక్, 6 గంటలు వీడియో రికార్డ్ చేయవచ్చని వివో వెల్లడించింది.

# తల తిరిగి కింద పడిపోతున్నారా- కారణాలు ఇవే కావచ్చుట!

## తల గిర్రున తిరుగుతోందా

## బాడీలో ఏం జరుగుతుందో తెలుసా



కొందరికి తల ఒక్కసారిగా గిర్రున తిరుగుతున్నట్టు, కళ్లు బైర్లు కమ్మి కింద పడిపోతుంటారు. ఇలా జరిగిన కొన్ని సెకండ్ల వ్యవధిలో మెలకువ వచ్చి మామూలు స్థితికి వస్తారు. ఈ సమస్య గుండె లయ, మెదడులో ఇబ్బందులు వచ్చినప్పుడు వస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో తల ఒక్కసారిగా ఎందుకు తిరుగుతుందో, పరిష్కార మార్గాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

### మెదడు :

ఉన్నట్టుండి కళ్లు బైర్లు కమ్మడం, తల తిరిగి పడిపోవటానికి రెండు, మూడు సమస్యలు దోహదం చేయొచ్చంటున్నారు నిపుణులు. కొన్నిరకాల ఫిట్స్‌లో కాళ్లూ చేతులు కొట్టుకోవటం లాంటి లక్షణాలు ఉండకపోవచ్చని చెబుతున్నారు. మెదడులో విద్యుత్ ప్రచోదనాలు ఉత్తేజితమై కేవలం స్పృహ కోల్పోయి, కింద పడిపోవచ్చుట.తల తిరుగుతున్నట్టు ఉండే సమస్య చెవిలోపల ఇబ్బందులు ఉంటే వస్తుంది. కళ్లు, కీళ్లలో అనారోగ్య సమస్యలు ఉంటే కూడా తల తిరుగుతుంది. కొందరికి మెదడులో ఇబ్బందులుంటే ఇలా జరుగుతుంది. బీపీ పెరిగినా, తగ్గినా, ప్రయాణాలు చేసే సమయంలోనూ, వాసన పడనప్పుడు, చూపులో తేడా ఉంటే కూడా తల తిరుగుతుంది. చాలా అరుదుగా మెదడులో కణితులు, పక్షవాతం వల్ల తల గిర్రున తిరిగినట్టు ఉంటుంది - జానకి రామిరెడ్డి, ప్రముఖ ఇఎన్ టీ సర్జన్

### గుండె సమస్యలు :

గుండె లయ తప్పటం వల్ల కూడా ఇలా జరగవచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఉన్నట్టుండి గుండె వేగంగా గానీ నెమ్మదిగా గానీ కొట్టుకుంటుందని చెబుతున్నారు. దీంతో మెదడుకు రక్తం అందటం తగ్గిపోయి, స్పృహ తప్పి పడిపోయే ప్రమాదముందంటున్నారు.

### బీపీ తగ్గిపోవడం :

కొందరికి ఎక్కువ సేపు కూర్చొని లేచినప్పుడు లేదా పడుకొని, లేచినప్పుడు హఠాత్తుగా బీపీ పడిపోతుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా జరిగినప్పుడు మెదడుకు రక్త ప్రసరణ కొద్దిగా తగ్గడం వల్ల తల తిరిగి, కింద పడిపోవచ్చుట. అయితే, ఇతరత్రా లక్షణాలనూ గమనించటం ముఖ్యమంటున్నారు. అంతేకాదు, శరీరంలో నీటి శాతం తగ్గిపోతే రక్తపోటు తగ్గి తల తిరగవచ్చని చెబుతున్నారు. ఫిట్స్ ఉన్నవారికి అయితే మూర్ఛ రావటానికి ముందు కళ్లు చీకట్లు కమ్మినట్టు అనిపించి, స్పృహ కోల్పోవచ్చు. చుట్టుపక్కల జరుగుతున్నదేంటో అర్థం కాకపోవచ్చు. కొన్ని సెకండ్ల పాటు వారికేమీ తెలియదు. ఆ తర్వాత తామంతట తామే సాధారణ స్థితికి రావచ్చు. గుండె లయ తప్పే సమస్య వల్ల కూడా కొన్ని సార్లు ఈ పరిస్థితి రావచ్చు. ఇందులో తల తిరగటం, గుండె దడతో పాటు ఒళ్లంతా చెమటలు పట్టటం వంటి ఇతరత్రా లక్షణాలూ కనిపిస్తుంటాయి - డా॥ సీతా జయలక్ష్మి, న్యూరాలజిస్ట్

### పరీక్షలు :

ఇలాంటి లక్షణాలు కనిపించే వారు అసలు నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కింద పడిపోవటానికి ఇలాంటి సమస్యలేవైనా కారణమవుతున్నాయో తెలుసుకోవడం తప్పనిసరంటున్నారు. మెదడు సమస్య అయినట్టయితే పరీక్షలతో ఫిట్స్‌ను నిర్ధారించొచ్చని చెబుతున్నారు. గుండె లయ తప్పే వారిలో కొన్నిసార్లు సమస్య ఎప్పుడు మొదలవుతుందో కచ్చితంగా తెలియకపోవచ్చని తెలియజేస్తున్నారు. ఇలాంటి వారికి శరీరానికి అమర్చే హోల్టర్ పరికరంతో రోజంతా గుండె ఎలా కొట్టుకుంటుందో, బీపీ ఎప్పుడెలా మారుతుందో గమనించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. ఆయా సమస్యలు బట్టి చికిత్స ఆధారపడి ఉంటుందని వివరిస్తున్నారు. ఆయా సమస్యను బట్టి చికిత్స తీసుకుంటే సమస్య నయమవుతుందట. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## టీ20 వరల్డ్ కప్ 2026 టీమ్ఇండియా నుంచి అరంగేట్రం చేయబోతున్న ఆ ఐదుగురు 'యంగ్' గన్స్ వీరే!

**డిఫెండింగ్ ఛాంపియన్ గా బరిలోకి దిగుతున్న టీమ్ఇండియా - వరల్డ్ కప్ జట్టులో మొదటిసారి చోటు దక్కించుకున్న యువ ఆటగాళ్లు - రోహిత్, విరాట్ వంటి దిగ్గజాల రిటైర్మెంట్ తర్వాత జట్టులో భారీ మార్పులు**



ప్రపంచ క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ అంటేనే ఒక హైవోల్టేజ్ ఎమోషన్. ముఖ్యంగా డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో టీమ్ఇండియా బరిలోకి దిగుతుంటే ఆ క్రేజ్ వేరే లెవల్‌లో ఉంటుంది. రోహిత్, విరాట్, జడేజా వంటి దిగ్గజాలు తప్పుకున్నాక టీమ్ఇండియా ఒక కొత్త రూపాన్ని సంతరించుకుంది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో, గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో కుర్రాళ్లు దుమ్ములేపుతున్నారు. అయితే ఈసారి జరగబోయే 2026 మెగా టోర్నీలో కొందరు ఆటగాళు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. ఇప్పటివరకు వరల్డ్ కప్ ఆడని ఆ ఐదుగురు యంగ్ గన్స్ పైనే అందరి ఫోకస్ పడింది. వీరంతా ఐపీఎల్, అంతర్జాతీయ టీ20ల్లో ఇప్పటికే తమ మార్కును చాటారు. ఇప్పుడు అతిపెద్ద వేదికపై తమ సత్తా నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఆ వివరాల్లోకి వెళితే!

### అభిషేక్ శర్మ ఓపెనింగ్‌లో విధ్వంసం

పంజాబ్ నుంచి వచ్చిన లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ ప్రస్తుతం టీమ్ఇండియాలో ఒక సెన్సేషన్. ఐసీసీ టీ20లో అతడిదే మొదటి ర్యాంక్. జింబాబ్వేపై సెంచరీ కొట్టినప్పటి నుంచి అభిషేక్ శర్మ వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఇప్పటివరకు ఆడిన అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 1115 పరుగులు చేసి తన సత్తా చాటాడు. ముఖ్యంగా 188పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం అంటే మామూలు విషయం కాదు. పవర్‌ప్లేలో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించడం ఇతనికి వెన్నతో పెట్టిన విద్య. డిఫెండింగ్ ఛాంపియన్ ఇండియాకు మెరుపు ఆరంభాలు ఇవ్వడంలో అభిషేక్ కీలక పాత్ర పోషించనున్నాడు. అమృత్‌సర్ నుంచి వచ్చిన ఈ కుర్రాడు ఓపెనర్‌గా బరిలోకి దిగి భారీ స్కోర్లు సాధిస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. వరల్డ్ కప్ వేదికపై ఈ యువ కెరటం ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడో చూడాలని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### వాషింగ్టన్ సుందర్ ఆల్‌రౌండర్ పవర్

చాలా కాలంగా జట్టులో ఉన్నా వాషింగ్టన్ సుందర్ కు ఇది మొదటి టీ20 వరల్డ్ కప్ కావడం విశేషం. బ్యాటింగ్‌లోనూ బౌలింగ్‌లోనూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. కేవలం పవర్‌ప్లేలో బౌలింగ్ చేయడమే కాదు, అవసరమైనప్పుడు మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయడంలోనూ దిట్ట. 58 మ్యాచ్‌ల్లో 51 వికెట్లు తీసి ఎకానమీని కంట్రోల్ చేయడంలో సక్సెస్ అయ్యాడు. ముఖ్యంగా ప్రత్యర్థి జట్టులో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఎక్కువగా ఉన్నప్పుడు సుందర్ తో వారిని కట్టడి చేస్తున్నారు. బ్యాటింగ్‌లో కూడా మునుపటి కంటే చాలా మెరుగయ్యాడు. లోయర్ ఆర్డర్‌లో వచ్చి వేగంగా పరుగులు రాబట్టడంలో సుందర్ కీలకం కానున్నాడు. ఈ 26 ఏళ్ల ఆల్‌రౌండర్ తన అనుభవంతో ఇండియాకు రెండోసారి కప్పు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాడని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో కీలక మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఇతనికి ఈ మెగా టోర్నీలో కలిసి వస్తుంది.

### రింకూ సింగ్ ఫినిషర్ అఫ్ ది ఇయర్

రింకూ సింగ్ పేరు వింటేనే స్టేడియంలో అరుపులు వినిపిస్తాయి. గత వరల్డ్ కప్‌లో స్టాండ్‌బై ప్లేయర్‌గా వెళ్లిన రింకూ ఈసారి ఏకంగా మెయిన్ స్క్వాడ్‌లో చోటు సంపాదించాడు. 35 టీ20ల్లో 42 సగటుతో 550 పరుగులు చేయడం అంటే అది రింకూకే సాధ్యం. దాదాపు 162 స్ట్రైక్ రేట్‌తో చివర్లో వచ్చి మ్యాచ్‌లను ఫినిష్ చేయడంలో ఇతను మొనగాడు. అయితే జట్టులో ఆల్‌రౌండర్లకే ప్రాధాన్యత ఇస్తుండటంతో తుది జట్టులో అవకాశం రావడం కొంచెం కష్టమే అనిపిస్తోంది. కానీ గంభీర్, సూర్యకుమార్ ఈ 'లిటిల్ మాస్టర్' పై నమ్మకం ఉంచారు. ఒత్తిడిలో కూడా కూల్‌గా బ్యాటింగ్ చేసి సిక్సర్ల వర్షం కురిపించే రింకూ, ఇండియాకు మరో వరల్డ్ కప్ తెస్తాడనే నమ్మకం అందరిలో ఉంది. ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన ఈ కుర్రాడు తన హార్డ్ వర్క్ తో ఈ స్థాయికి చేరుకున్నాడు. టీమ్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు రింకూ ఇచ్చే ఫినిషింగ్ టచ్ టీమ్ఇండియాకు వెన్నెముకగా మారుతుంది.

### హర్షిత్ రాణా స్పీడ్ గన్

కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అద్భుత ప్రదర్శన చేసిన హర్షిత్ రాణా ఇప్పుడు వరల్డ్ కప్ స్టేజీపై మెరవబోతున్నాడు. గంభీర్ కోచింగ్‌లో రాటుదేలిన ఈ 24 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ 145 కిలోమీటర్ల వేగంతో బంతులు విసరగలడు. ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌ల్లో ఏడు వికెట్లు తీసినా, ఎకానమీ విషయంలో కొంచెం మెరుగుపడాల్సి ఉంది. కానీ డెత్ ఓవర్లలో యార్కర్లు వేయడం, అవసరమైతే బ్యాటింగ్‌లో కూడా మెరుపులు మెరిపించడం ఇతని ప్రత్యేకత. బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ వంటి సీనియర్ల నీడలో హర్షిత్ మరిన్ని మెలకువలు నేర్చుకుంటున్నాడు. ఆరంభంలో కొంచెం వివాదాలు ఎదుర్కొన్నా, తన బౌలింగ్‌తోనే అందరి నోళ్లు మూయించాలని చూస్తున్నాడు.


### తిలక్ వర్మ డిపెండబుల్ బ్యాటర్

తెలుగు కుర్రాడు తిలక్ వర్మ ఈ లిస్టులో ఉండడం మరో హైలెట్. ఇటీవల వృషణాల సమస్య వల్ల సర్జరీ చేయించుకున్నా, వరల్డ్ కప్ నాటికి కోలుకుంటాడని అందరూ నమ్ముతున్నారు. సౌత్ ఆఫ్రికా గడ్డపై బ్యాక్ టు బ్యాక్ సెంచరీలు కొట్టి తనలో ఎంత టాలెంట్ ఉందో ప్రపంచానికి చాటిచెప్పాడు. గతేడాది పాకిస్థాన్‌తో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లోనూ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టీమ్ఇండియా మిడిల్ ఆర్డర్‌లో తిలక్ ఒక నమ్మదగ్గ బ్యాటర్‌గా ఎదిగాడు. టెక్నిక్ పరంగానూ, మానసికంగానూ చాలా బలంగా ఉండే తిలక్, ఒత్తిడిలో కూడా పరుగులు రాబట్టగలడు. 20 జట్ల టోర్నమెంట్‌లో ఇండియాను గెలిపించడానికి తిలక్ వర్మ బ్యాట్ ఝులిపించడం చాలా అవసరం.

## భారత్ -ఈయూ ట్రేడ్ డీల్ వల్ల- లగ్జరీ కార్ల ధరలు నిజంగానే తగ్గుతాయా

**భారత్ - ఈయూ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం- దీని వల్ల యూరోపియన్ కార్ల ధరలు తగ్గుతాయా - ఎలక్ట్రిక్ కార్ల పరిస్థితి ఏమిటి?**

ఇప్పటి వరకు యూరప్ నుంచి భారత్ కు దిగుమతి చేసుకునే కార్లపై ప్రపంచంలోనే అత్యధికంగా సుంకాలు విధిస్తూ వస్తున్నారు. పూర్తిగా విదేశాల్లో తయారై భారత్ కు వచ్చే (సీబీయూ) మోడళ్లపై అయితే ఏకంగా 70శాతం నుంచి 100 శాతం వరకు పన్నులు విధిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు భారత్ -యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారైందని ప్రధాని మోదీ మంగళవారం ధ్రువీకరించారు. మరి ఇప్పుడు అందరి మదిలో ఉన్న ప్రశ్న ఏమిటంటే, యూరోపియన్ కార్ల ధరలు ఇకనైనా తగ్గుతాయా వాస్తవానికి ఇప్పటి వరకు యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై భారత్ అత్యధిక సుంకాలు వసూలు చేస్తోంది. అందువల్లే బీఎండబ్ల్యూ (దీవీఔ), ఆడి (ూబఎఱ), మెర్సిడెస్ బెంజ్ కార్ల ధరలు యూరప్ లో కంటే భారత్ లో చాలా ఎక్కువగా ఉంటాయి. అయితే తాజాగా కుదిరిన ఎఫ్ టీఏ ఒప్పందం వల్ల ఈ లగ్జరీ కార్ల ధరలు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం, ఎఫ్ టీఏ ఒప్పందం కింద భారత్ పరిమిత సంఖ్యలో యూరోపియన్ కార్లపై దిగుమతి సుంకాలను సుమారు 40 శాతం వరకు తగ్గించే అవకాశం ఉంది. అయితే సుమారు 17,700 డాలర్లు (దాదాపు రూ.16.3 లక్షలు) కంటే ఎక్కువ ధర కలిగిన మోడళ్లకే ఇది వర్తిస్తుందని తెలిపింది. ప్రస్తుతం ఇవి పూర్తిగా విదేశాల్లో తయారై (సీబీయూ) వస్తున్నందున అత్యధిక టారిఫ్ లు చెల్లించాల్సి వస్తోంది. కానీ కాలక్రమేణా ఈ సుంకాలు మరింత తగ్గి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 10 శాతానికి దిగిరావచ్చని పేర్కొంది. అయితే ఈ



ప్రక్రియ ఒక్కసారిగా కాకుండా, దశలవారీగా జరుగుతుందని తెలిపింది. అయినప్పటికీ ప్రస్తుతమున్న 70-110 శాతం మధ్య ఉన్న సుంకాలు 40 శాతానికి తగ్గడం పెద్ద ముందడుగు అని చెప్పకతప్పదు. ఇక్కడ గమనించాల్సి విషయం ఏమిటంటే, భారత్ లోకి విడిభాగాలు తెచ్చి, అసెంబ్లింగ్ చేసే కార్లు (సీకేడీ) ఇప్పటికే తక్కువ పన్నుల పరిధిలో ఉన్నాయి. కనుక ఈ సుంకాల తగ్గింపు ప్రభావం కేవలం పూర్తిగా విదేశాల నుంచి దిగుమతి అయ్యే (సీబీయూ) మోడళ్లపైనే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

ఏ కార్ల ధరలు తగ్గవచ్చు

ఎఫ్ టీఏ ఒప్పందం వల్ల ప్రధానంగా ప్రీమియం, లగ్జరీ కార్ల ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా మెర్సిడెస్ -బెంజ్ , బీఎండబ్ల్యూ, ఆడి, పోర్షే, వోల్వో, ఫోక్స్ వ్యాగన్ లాంటి బ్రాండెడ్ కార్ల ధరలు గణనీయంగా తగ్గే ఛాన్స్ ఉంది. కనుక ఈ లగ్జరీ కార్ల కొనాలనుకునే భారతీయ బయ్యర్లకు ఇది మంచి వార్తేనని చెప్పవచ్చు. అయితే యూరోపియన్ కంపెనీలకు చెందిన తక్కువ బడ్జెట్ కార్లు చాలా వరకు భారత్ లోనే తయారవుతున్నాయి. కనుక వీటిపై పెద్ద సుంకాలు తగ్గకపోవచ్చు. పైగా ఇప్పటికే ఇవి మారుతి సుజుకి, హ్యుందాయ్ , టాటా మోటార్స్ తో పోటీ పడుతున్నాయి. కాబట్టి ఎఫ్ టీఏ వల్ల వీటి ధరల్లో తక్షణ మార్పు ఉండకపోవచ్చు.

ఎలక్ట్రిక్ కార్ల పరిస్థితి ఏమిటి

ఇక ఎలక్ట్రిక్ కార్లు (ఈవీ) పరిస్థితి చాలా భిన్నంగా ఉండవచ్చు. కనీసం మొదటి ఐదేళ్ల వరకు యూరోపియన్ ఈవీలకు ఈ సంకాల తగ్గింపు వర్తించకపోవచ్చు. ప్రస్తుతం దేశీయ ఈవీ వెహికల్స్ తయారీని ప్రోత్సహించాలని భారత్ భావిస్తోంది. కనుక బీఎండబ్ల్యూ, మెర్సిడెస్ , వోల్వో ఎలక్ట్రిక్ మోడళ్లపై సుంకాలు తగ్గించే అవకాశం తక్కువ. కనుక అవి ప్రీమియం ధరల వద్ద కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం భారత్ -ఈయూల మధ్య ఎఫ్ టీఏ కుదిరినప్పటికీ, తుది టారిఫ్ షెడ్యూల్ వెలువడినప్పుడు మాత్రమే ఏయే కార్లపై, మోడళ్లపై రాయితీలు లభిస్తాయో తేలుతుంది. ఏడాదికి ఎన్ని కార్లకు అనుమతి ఉంటుంది అనేది స్పష్టమవుతుంది. అలాగే కంపెనీలు ఈ లాభాన్ని కొనుగోలుదారులకు ఎంత వరకు బదిలీ చేస్తాయో చూడాలి. ఏదేమైనా, ఈ ట్రేడ్ డీల్ వల్ల ప్రీమియం విభాగంలోని యూరోపియన్ కార్ల ధరలు మాత్రం తగ్గే అవకాశం కనిపిస్తోంది.

మెర్సిడెస్ బెంజ్ ఇండియా చీఫ్ ఏమంటున్నారు?

భారత్ -ఈయూ ఎఫ్ టీఏపై మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండీ, సీఈఓ సంతోష్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది భారత్ ఆటోమొబైల్ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని అన్నారు. అయితే సమీప భవిష్యత్ లో తమ కంపెనీ వాహనాల ధరలు తగ్గే అవకాశం లేదని ఆయన పేర్కొన్నారు.

"ప్రస్తుతం మెర్సిడెస్ బెంజ్ ఇండియా అమ్మకాల్లో 90 శాతానికి పైగా స్థానికంగానే తయారవుతున్నాయి. కేవలం 5 శాతం కార్లను మాత్రమే ఈయూ నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. కనుక సమీప భవిష్యత్ లో ఎఫ్ టీఏ కారణంగా మెరిడెస్ బెంజ్ వాహనాల ధరలు తగ్గుతాయని మేము అనుకోవడం లేదు"- సంతోష్ అయ్యర్, మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండీ, సీఈఓ 'ఇండియా -ఈయూల మధ్య ట్రేడ్ డీల్ జరగడం భారతదేశానికి దక్కిన చారిత్రాత్మక విజయం'గా అయ్యర్ అభివర్ణించారు.

## సర్పంచ్ బోనాసి రామకృష్ణకు ఘన సన్మానం....





నాగర్ కర్నూల్ టౌన్//**జనవరి 27 ఆకాంక్ష** : నాగర్ కర్నూలు జిల్లా సర్పంచుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాలెం గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ ఎన్నికైన సందర్భంగా గ్రామ నాయకులు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాలెం గ్రామంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ అభివృద్ధి పట్ల అంకితభావంతో పనిచేస్తూ, ప్రజా సమస్యలపై ధైర్యంగా గళమెత్తే యువ సర్పంచిగా బోనాసి రామకృష్ణకు మంచి పేరు ఉందని పలువురు ప్రశంసించారు. మంచి విద్యావంతుడిగా, వాక్చాతుర్యంతో ప్రజలను ఆకట్టుకునే నాయకుడిగా గుర్తింపు పొందిన రామకృష్ణకు జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడం అదృష్టంగా అభివర్ణించారు. బిజినపల్లి మాజీ ఎంపీపీ పుప్పాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్మాన సభలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీత బోనాసి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూనే, సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం, వారి డిమాండ్ల సాధన కోసం గళమెత్తి పోరాడుతానని తెలిపారు. పాలెం గ్రామ ప్రజలు తనకు అప్పగించిన బాధ్యతకు వన్నె తెచ్చేలా పనిచేస్తూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పుప్పాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సర్పంచుల సమస్యల పరిష్కారంలో ముందుండి, వారికి చేదోడువాదోడుగా నిలవాలని రామకృష్ణకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రజలకు అవగాహన కల్పించి జవాబుదారితనంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుప్పాల సుమలత, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, టిటిఆర్ఎస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు ఖదీర్, సూపర్ బాలస్వామి, సుదర్శన్ రెడ్డి, కాశిరెడ్డి చంద్రారెడ్డి, గోవింద్ జగదీశ్వర్, ఐల రవీందర్ రెడ్డి, కుమ్మరి స్వామి, వర్కాల రాజు, మల్లికార్జున్, శ్రీకాంత్ గోవింద సత్యన్న, కురువ శివుడు, వెంకట్ రాములు శివ, దశరథం గౌడ్ తదితరులు పాల్గొని రామకృష్ణను ఘనంగా సత్కరించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఘనంగా అన్యువల్ డే వేడుకలు...




వెల్దుర్తి//**జనవరి 27 ఆకాంక్ష** : కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అన్యువల్ డే కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుని అతిథులు, తల్లిదండ్రులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్. శాంత కుమారి, జిల్లా సంక్షేమ అధికారి ఐ. శ్రీదేవి, ఈఓఆర్డి రవి కిషోర్, మండల విద్యాధికారి ఇంద్రావతి, ఏపీ ఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్ గర్ల్స్ ప్రిన్సిపల్ జి. లక్ష్మీ ప్రసూన హాజరయ్యారు. అలాగే తెలుగుదేశం పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షుడు టి. బలరాం గౌడ్, తెలుగు యువత అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభించి బాగా చదివి మంచి మార్కులతో ముందుకు వచ్చిన విద్యార్థును లకు బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు టి. బలరాం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న గోపాల్, ఎంఆర్పీఎస్ బజారు, ఏపీ ఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్ గర్ల్స్ చైర్మన్ ఎన్. బాబురావు, కార్యకర్తలు ఎం. రాంబాబు, చిట్టిబాబు, సతీష్, మహేష్ తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## కొలనూరులో సమ్మక్కసారక్క జాతర ఏర్పాట్ల పరిశీలన...



ఓదెల//**జనవరి 27 ఆకాంక్ష** : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో ఈ నెల 28 నుంచి 30 వరకు జరగనున్న సమ్మక్కసారక్క జాతర ఉత్సవాల ఏర్పాట్లను రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు మంగళవారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. భక్తుల రాకపోకలకు అనుగుణంగా పార్కింగ్ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులపై ప్రత్యేకంగా సమీక్షించారు. జాతర సమయంలో ట్రాఫిక్ అంతరాయం తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని, అవసరమైన చోట్ల పోలీస్ బందోబస్తును పెంచాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఓదెల తాసిల్దార్ ధీరజ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్‌తో పాటు జాతర కమిటీ నిర్వాహకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. జాతర పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై దీకొండ రమేష్ ద్విచక్ర వాహనంపై చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అదే విధంగా జాతర ఆవరణలో పరిశుభ్రతను కాపాడేందుకు స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు మండలంలోని పలువురు జీపీ కార్యదర్శులను ప్రత్యేకంగా నియమించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, జాతరను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని అధికారులు సూచించారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా వెంకటేశం ఎంపిక...



పాపన్నపేట//**జనవరి 27 ఆకాంక్ష** : మెదక్ జిల్లా పాపన్నపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా అబ్లాపూర్ గ్రామ సర్పంచ్ నిరుడి వెంకటేశం ఏకగ్రీవంగా ఎంపికైనట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద నాయక్ తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అబ్లాపూర్ గ్రామం నుంచి వెంకటేశం గెలుపొందిన విషయం తెలిసిందే. మండల పరిధిలోని సర్పంచుల సమన్వయం, గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఫోరం ద్వారా సమిష్టిగా కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘ నేతలు వెంకటేశాన్ని ఘనంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# రాహుల్ సింహం ..సింహం కి సింహాసనం అవసరం లేదు....

కుట్ర పూరితమైన అవమానాలికి పాల్పడ్డ బీజేపీ ప్రభుత్వం...

ప్రియాంక గాంధీ చిరుత పులి పార్లమెంట్ లో మోదీ నీ పులిలా వెంటాడింది...

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి...




హైదరాబాద్//**జనవరి 27 ఆకాంక్ష** : రాహుల్ గాంధీ సింహం లాంటి వాడు..ప్రియాంక గాంధీ చిరుత పులి లాంటి నాయకురాలు ఐనప్పటికీ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అవమానించాలనే మూడో వరుసలో కూర్చోబెట్టింది బీజేపీ ప్రభుత్వం ఇది కుట్ర పూరితమైన అవమానాలికి పాల్పడ్డదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ బీజేపీ కి ప్రజలు.. ప్రజా పాలన చేయండి అని అధికారం ఇచ్చారు... కానీ రాహుల్ గాంధీ కుటుంబాన్ని రాజకీయంగా టార్గెట్ చేయమని కాదన్నరు. మోదీ సింహాసనం మీద కూర్చుంటే నే ప్రధాని అంటారు.కానీ రాహుల్ గాంధీ ఎక్కడ కూర్చున్నా..అది సింహాసనమే వాజ్ పాయి.. అద్వానీ లాంటి వాళ్లను ప్రతిపక్ష నాయకుడిగా గౌరవించారు ఇందిరాగాంధీ కానీ మోదీ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అవమానించడమే పనిగా పెట్టుకున్నారు కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలోమంచి సాంప్రదాయాలు ప్రజలకు అందించిందికానీ బీజేపీ సాంప్రదాయాలను తుంగలో తొక్కుతున్నారని నిప్పులు చెరిగారు. బీజేపీ ధర్మం అంటారు కానీ పాటించరు జాతీయ కాంగ్రెస్ పార్టీ పాటిస్తుంది . గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజకీయ సంప్రదాయం ఎలా ఉండేది..? ఇప్పుడు ఎలాంటి సంప్రదాయం వచ్చింది..? . స్వాతంత్రం వచ్చిన తర్వాత.. నెహ్రూ..ఇందిరా గాంధీ... రాజీవ్ గాంధీ... సోనియా గాంధీ లు సంప్రదాయాలు పాటించారు. ప్రధాని జెండా ఎగరేస్తే.. ప్రతిపక్ష నాయకుడు ముందు వరుసలో కూర్చోబెట్టేవారు. అది రాజ్యాంగం ఇచ్చిన మర్యాద... ప్రజలు ఇచ్చిన హక్కు . 26 జనవరి వేడుకల్లో రాహుల్ గాంధీని మూడో లైన్ లో కూర్చోబెట్టి అవమాన పరిచారు . బీజేపీ ప్రవర్తన ప్రజలు గమనించాలి . మోదీ ప్రభుత్వం సాంప్రదాయాలు పక్కన పెట్టింది రాహుల్ గాంధీ ఏం ఫీల్ కారు.. ఎందుకు అంటే రాహుల్ గాంధీ ఇంట్లోనే ప్రధాని పోస్ట్ పుట్టిందిమోదీ ఇంట్లో ప్రధాని పోస్ట్ పుట్టలేదు ప్రధాని పోస్టు పుట్టిందే రాహుల్ గాంధీ ఇంట్లోన్యాయమైన పాలన...పేదలకు అండగా ఉండే పాలన.. అందించింది రాహుల్ గాంధీ కుటుంబం.ఐదో వరసలో కూర్చోబెట్టినా... రాహుల్ గాంధీ ఏం ఫీల్ కారు 47 ఏండ్లు రాహుల్ గాంధీ కుటుంబం దేశాన్ని పాలించిందిపద్దతి లేని పాలన.. కనపడుతుందిరాహుల్ గాంధీ ఆలోచన... మాట..ప్రవర్తన అంతా సింహం లాగ ఉంటుందిసింహం కి సింహాసనం అవసరం లేదు..సింహం ఎక్కడ కూర్చుంటే అదే సింహాసనంమోదీ సింహాసనం మీద కూర్చుంటే నే...ప్రధాని అంటారుప్రియాంక గాంధీ పార్లమెంట్ లో మోదీ నీ పులి లెక్క వెంటాడింది బీజేపీ నీ దేశ ప్రజలు మంచి పాలన ఇవ్వండి అని అధికారం ఇచ్చారు కానీ రాహుల్ గాంధీ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని అధికారం ఇవ్వలేదు ప్రజలురాహుల్ గాంధీ కుటుంబం పై రాజకీయంగా కుట్రలు చేయడం మానుకోండివాజపేయి లాంటి వాళ్ళు పార్లమెంట్ లో ఉండాలి ..ప్రతిపక్షం సభలో ఉంటేనే లోటుపాట్లు తెలుస్తాయి అని ఇందిరాగాంధీ గౌరవం ఇచ్చేదివాజ్ పాయి.. అద్వానీ లాంటి వాళ్లకు ముందు వరుసలో కూర్చోబెట్టి మర్యాద ఇచ్చింది ఇందిరా.. రాజీవ్ గాంధీ..ఎందుకు సంప్రదాయాలు పక్కన పెడుతున్నారుఇప్పుడున్న జనరేషన్ కి ఏం చెప్పదలచుకుంటున్నారుధర్మం అంటారు..దాన్ని పాటించరుదేవుడు అంటారు.. పద్ధతులు పాటించరుప్రధాన మంత్రులు వస్తారు పోతారు కానీ చరిత్రను కాలరాయలేరుఒక్క నిజాం ను వదిలేసి... మిగిలిన నిజాం నవాబులను ప్రజలు గుర్తు చేసుకుంటారుబీజేపీ ఎంత సేపు ప్రజల్లోకి చెడును ఎలా జొప్పించాలి అనేది చూస్తుందిప్రజలను ట్రాప్ చేయడం ఎలా అనేదే బీజేపీ పాలసీ..అంతకు మించి ఏం లేదు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి...



నాగర్ కర్నూల్ టౌన్//జనవరి 27 (ఆకాంక్ష) : బీసీలకు చట్ట ప్రకారంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన అనంతరమే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు దాసర్ల వెంకటస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీసీల సమావేశ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సర్పంచి ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి చివరకు కేవలం 17 శాతం మాత్రమే అమలు చేసి బీసీలను మోసం చేశారని తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయాలంటే 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేసి, ఆ తర్వాతే మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలని ఆయన స్పష్టం చేశారు. బీసీలకు తగిన వాటా కల్పించకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆ ప్రభుత్వాన్ని బీసీ వ్యతిరేక ప్రభుత్వంగా భావించాల్సి వస్తుందని హెచ్చరించారు. బీసీలు అనేక ఏళ్లుగా సామాజిక, ఆర్థిక, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, రిజర్వేషన్ల ద్వారానే వారికి నిజమైన ప్రతినిధిత్వం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు దన్నోజు అరవింద్ చారి, సత్యశీల సాగర్, మన్యం, కుంభం మల్లేష్ గౌడ్, నిరంజన్, యాదవ్, రాజేందర్ గౌడ్, శ్రీనివాసులు, తిరుపతయ్య తదితరులు పాల్గొని బీసీల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ సమ్మె నోటీసు...




వెల్దుర్తి//**జనవరి 27 ఆకాంక్ష** : కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు కార్యక్రమం నిర్వహించారు. వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ లుక్ సార్‌కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. లలిత నేతృత్వంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్లు సమ్మె నోటీసును అందజేశారు. ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొననున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి, గతంలో అమల్లో ఉన్న 44 లేబర్ చట్టాలను యథాతథంగా అమలు చేయాలని సంఘం డిమాండ్ చేసింది. వెల్దుర్తి ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి వర్కర్స్, హెల్పర్లు సమ్మెలో సంపూర్ణంగా పాల్గొంటామని స్పష్టం చేశారు. అంగన్వాడి టీచర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంతవరకు కనీస వేతనంగా రూ.22,000 చెల్లించాలని, 1972 గ్రాట్యుటీ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, అలాగే అన్ని సంక్షేమ పథకాలను అంగన్వాడి వర్కర్స్, హెల్పర్లకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బి. మాధవస్వామి, రేణుక, షమీన తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నేతలు హెచ్చరించారు.

## రాష్ట్రంలో నేరగాళ్ల విచ్చల విడితనం పెరిగిపోయింది: కవిత




హైదరాబాద్//**జనవరి 27 ఆకాంక్ష** : ఎక్స్ జ్ పోలీసులంటే గంజాయి ముఠాలకు భయం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. అబ్కారీ సిబ్బంది వద్ద ఆయుధాలుంటేనే స్మగ్లర్లకు భయం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ లో గంజాయి ముఠా చేతిలో గాయపడిన కానిస్టేబుల్ సౌమ్య నిమ్స్ ఆస్పత్రి లో చికిత్స తీసుకుంటున్న సౌమ్యను కవిత పరామర్శించి.. ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. ఆబ్కారీ, అటవీశాఖ సిబ్బందికి మళ్లీ ఆయుధాలు ఇవ్వాలని, రాష్ట్రంలో నేరగాళ్ల విచ్చల విడితనం పెరిగిపోయిందని మండిపడ్డారు. మాజీ సిఎం కెసిఆర్ ను ఉద్యమకారులు, ప్రజలకు దూరం చేసింది మాజీ ఎంపి సంతోషేనని.. సంతోష్ రావు వల్లే గద్దర్ లాంటి వాళ్లు ప్రగతిభవన్ గేట్ బయట ఉండాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డికి గూఢచారి సంతోష్ రావు అని.. సంతోష్ రావుకు శిక్ష పడుతుందనే నమ్మకం లేదని పేర్కొన్నారు. సిట్ పిలవడం సరే కానీ.. ఏం శిక్షలు పడతాయో చూడాలని అన్నారు. ఫాంహౌస్ లో మాజీ సిఎం కెసిఆర్ ఫుల్ ఇడ్లీ తిన్నారా? సగం ఇడ్లీ తిన్నారా? అనే సమాచారం రేవంత్ కు చేరవేసేది సంతోష్ రావు అని.. బిఆర్ఎస్ లో ఎందరో నేతల కన్నీళ్లకు కారణం సంతోష్ రావేనని అన్నారు. బిఆర్ఎస్ నుంచి ఈటల రాజేందర్ సస్పెన్షన్ కు కారణం సంతోష్ రావేనని, సంతోష్ రావు లాంటి వ్యక్తికి అనుకూలంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ట్వీట్ లు పెట్టడానికి బిఆర్ఎస్ శ్రేణులు గమనించుకోవాలని సూచించారు. బిఆర్ఎస్ అన్ని దుర్మార్గాలకు కారణం సంతోష్ రావేనని, ఫోన్ ట్యాపింగ్ కేసు నుంచి తన గూఢచారిని రేవంత్ కాపాడుకుంటారని జోష్యం చెప్పారు. సిట్ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కవిత కోరారు.

## నాగర్ కర్నూల్ జిల్లా నెల్లికొండ గ్రామ రైతులకు ప్రొసీడింగ్స్ అందజేత....



నాగర్ కర్నూల్//**జనవరి 27 ఆకాంక్ష** : నాగర్ కర్నూల్ పట్టణ పరిధిలోని నెల్లికొండ గ్రామ రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు లేక గత కొన్ని సంవత్సరాలుగా ఎదురవుతున్న ఇబ్బందులపై ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడంతో సమస్య పరిష్కార దిశగా కీలక ముందడుగు పడింది. రైతుల అభ్యర్థన మేరకు ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని త్వరితగతిన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను సిద్ధం చేయించి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా నెల్లికొండ గ్రామానికి చెందిన 28 మంది రైతులకు అందజేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం దొరకడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. మిగిలిన రైతులకు కూడా త్వరలోనే పట్టాదారు పాస్‌పుస్తకాలు అందేలా అవసరమైన చర్యలు చేపడతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రైతుల భూములకు సంబంధించిన హక్కులు భద్రపడేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యను చొరవతో ముగింపుకు తీసుకువచ్చినందుకు నెల్లికొండ గ్రామ రైతులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ భవన్ లో రామారావు డ్రామా కంపెనీ డ్రామా చేసింది...




హైదరాబాద్//**జనవరి 27 ఆకాంక్ష** : రాజ్యాంగని అవమాన పరిచే విధంగా బీఆర్ఎస్ భవన్ లో రామారావు డ్రామా కంపెనీ డ్రామా చేసిందని టీపీసిసి వైస్ ప్రెసిడెంట్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం ఏ ఫహీమ్ విమర్శించారు. గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ లోక్ సభ, రాజ్యసభ ప్రతిపక్ష నేతలను, స్పీకర్ ని, సిఎం అవమాన పరిచే విధంగా చేశారు రాజ్యాంగని అవమాన పరిచే విధంగా డ్రామా చేసిన మీరు నైతిక విలువల గురించి మాట్లాడుతున్నారా...! అని దుయ్య బట్టారు. గతంలో ఇతర పార్టీ లో గెలిచిన వారిని మీ పార్టీ లోకి ఎలా తీసుకున్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ వ్యతిరేకి..అలాంటి వ్యక్తికి వేరే పార్టీ లో నుండి తీసుకొని మంత్రి పదవి ఇచ్చింది మర్చిపోయ్యారా. పీసీసీ గా ఉన్నప్పుడు రేవంత్, కోదండరాం ఇంటికి వెళ్ళి తలపులు పగలగొట్టి అరెస్ట్ చేసిన్నప్పుడు ఏమైంది మీ విలువలు...ముమ్మాటికీ బీఆర్ఎస్ దళిత వ్యతిరేకి, దళిత ద్రోహులు..దళితుడిని సిఎం చేస్తా అన్నారు. మూడేకరాల భూమి ఇవ్వలేదు, నేరెళ్ల ఘటన మర్చిపోయారా..స్పీకర్ ఎంతో మంచి వ్యక్తి దళిత సామజికవర్గానికి చెందిన వ్యక్తి ని రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్నవరని అవమాన పరిచే విధంగా డ్రామా చేశారు. నైతిక విలువ గురించి మాట్లాడాలి అంటే చర్చకు రండి...నకిలీ నోట్లు పట్టు పడ్డ వ్యక్తి(ప్రథని రామ్మోహన్ ) కి పదవి ఇచ్చారు అప్పుడు మీ నైతిక విలువలు ఎక్కడికి పొయ్యాయి. టిల్లు, డ్రామా రావు నీకు నైట్ తిరిగే అలవాట్లు ఉన్నాయి. మంత్రిగా ఉన్నప్పుడు ఫిల్మ్ నగర్ లో తిరిగి డ్రామాలు వేయడం నేర్చుకున్నావుఇంకా ఆది మర్చిపోలేదు అందుకే ఇలాంటి డ్రామాలు వేస్తున్నావని అన్నారు..బిడ్డ కేటీఆర్ గుర్తు పెట్టుకో ఒక మొగోడు దావోస్, న్యూ యర్క్ లో చూస్తున్నాడు. ఆ మొగోడు త్వరలోనే వస్తాడు నీ డ్రామాలకు ఒక క్లైమాక్స్,ఎండ్ ఇస్తారు..పార్టీ లో చర్చించి స్పీకర్ పై డ్రామా వేసినందుకు ఎలా ముందుకి వెళ్ళలో నిర్ణయం తీసుకుంటామన్నారు.

## ఉద్యోగుల హక్కులను కాపాడుతాం...

రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి...



హైదరాబాద్//**జనవరి 27 ఆకాంక్ష** : మైనారిటీ ఉద్యోగస్తుల హక్కులు కాపాడుతామని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో తెలంగాణ ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ 2026 డైరీ, క్యాలెండర్ను చిన్నారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా మైనార్టీలకు రావలసిన హక్కులను కాపాడటంలో అవసరమైతే పోరాటం చేసి వాటిని అమలు అయ్యేట్లు కాంగ్రెస్ పార్టీ పూర్తి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ మే వావా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ ఫరూక్ హుస్సేన్, డాక్టర్ వహీద్ షా ఖాద్రి, కోశాధికారి ఏం. ఏ. రషీద్, రాష్ట్ర నాయకులు జావేద్ అహ్మద్, తక్వుద్దీన్ అహ్మద్, ప్రవాస భారతీయుడు ముహమ్మద్ వాజీద్, సయ్యద్ అజమ్ హుస్సేన్, ఖాజా ఫరూఖ్ అలీ, ముంతాజ్ అలీ, అతి ఖుర్ రెహమాన్, తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ 93వ జయంతి సందర్భంగా జాగృతి నాయకులు నివాళ్ళు...




హైద్రాబాద్//**జనవరి 27 ఆకాంక్ష** : తెలంగాణ ఉద్యమకారులు ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ 93వ జయంతి సందర్భంగా బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జాగృతి నాయకులు నివాళ్ళు అర్పించారు. తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమాల్లో ఆయన పాత్రను స్మరించుకున్నారు. కార్యాలయంలో జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ రూప్ సింగ్, సీనియర్ నాయకులు ఇస్మాయిల్, శ్రీకాంత్ రావు, అర్చనా సేనాపతి, శ్రీకాంత్ గౌడ్, లోక రవిచంద్ర, అనితా చౌదరి, నిట్టూరి రాజు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధిలో ఉప సర్పంచుల పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



సూర్యాపేట//జనవరి 27 ఆకాంక్ష : గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచుల పాత్ర ఎంతో కీలకమని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గిరిజన ఉప సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు విన్నవించే సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేయాలని అన్నారు. అలా చేయడం ద్వారా ప్రజల మన్ననలు పొందవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన తండాల్లో ఉప సర్పంచులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్, మున్యా నాయక్ తండా సర్పంచ్ సుశీల సాగర్ నాయక్, ఐలాపురం గ్రామ ఉప సర్పంచ్ అనిల్ నాయక్, బానోత్ నాగు నాయక్‌తో పాటు జిల్లావ్యాప్తంగా పలువురు ఉప సర్పంచులు పాల్గొన్నారు.

## నాంపల్లి విజయనగర్ కాలనీలో అగ్నిప్రమాదం...

హైదరాబాద్//జనవరి 27 ఆకాంక్ష : హైదరాబాద్ జిల్లా నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయనగర్ కాలనీలో మరో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ఓ మెకానిక్ షాప్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా భారీగా మంటలు ఎగసిపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని నాలుగు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదం కారణంగా షాప్‌లోని సామగ్రి పూర్తిగా దగ్ధమైనట్లు సమాచారం. ప్రమాద సమయంలో షాప్‌లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పినట్లు అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై ఇంకా స్పష్టత రాలేదని, షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉప్పల్‌లో ఎంబీబీఎస్ విద్యార్థులకు రూ.5 లక్షల చెక్కుల పంపిణీ....




ఉప్పల్//జనవరి 27 ఆకాంక్ష : ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా కీలక కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ నగర మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మి చేతుల మీదుగా, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంబీబీఎస్ విద్యార్థులకు మొత్తం రూ.5 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యే సమాజాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ముఖ్యంగా వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అన్ని విధాలా సహకారం అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇలాంటి ఆర్థిక సహకారం అందించడం ఎంతో అవసరమని, ఇది విద్యార్థులకు గొప్ప ప్రోత్సాహంగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి వైద్యులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, మహేష్ గౌడ్, రాజు కుమార్, సీతారాము కాలనీ అధ్యక్షుడు రమేశ్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాలెం గ్రామంలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి చక్రస్నానం....

### వేద మంత్రోచ్ఛారణల మధ్య పూర్ణాహుతి...



నాగర్ కర్నూల్ టౌన్//జనవరి 27 ఆకాంక్ష : నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి (పాలెం వెంకన్న స్వామి) ఆలయ ఆవరణలో అత్యంత వైభవంగా పూర్ణాహుతి కార్యక్రమం, చక్రస్నాన మహోత్సవం నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణలతో, భక్తుల జయజయధ్వానాల మధ్య ఈ ఆధ్యాత్మిక వేడుకలు కన్నుల పండువగా సాగాయి. సాయంత్రం వేళ స్వామివారి పాదుకలను మేదరులు అత్యంత పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో డప్పులు, మేళతాళాల నాదాలతో ఆలయ సన్నిధికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి పాదుకలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఆవరణలో ప్రత్యేక హోమ పూజలు నిర్వహించి, అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. పూర్ణాహుతి అనంతరం స్వామివారికి ఆలయ ప్రాంగణంలో పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం స్వామివారు పురవీధుల గుండా ఘనంగా ఊరేగింపుగా చక్రస్నానానికి బయలుదేరగా, భక్తులు భక్తి పారవశ్యంతో పాల్గొన్నారు. ఆలయ మాజీ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి, కార్య నిర్వహణాధికారి సి.హెచ్. రంగారావు, ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు, గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ, మాజీ మండలాధ్యక్షులు పి. శ్రీనివాస్ గౌడ్, పాలెం ఉప సర్పంచ్ కండక్టర్ గోవిందు శ్రీనివాసులు, డాక్టర్ గోపాల్, గాడి సురేందర్, మాజీ సర్పంచ్ గోవింద్, లావణ్య, నాగరాజు, మధు, గోవిందు జగదీష్, గంధం వెంకటేష్, సంతోష్, శేఖర్, గంధం శేఖర్, సొప్పరి బాలస్వామి, సొప్పరి నరసింహ, మల్లేశ్వరి, రాజేశ్వరి టీచర్, ఆలయ సిబ్బంది శివ, బాబయ్య, అర్చకులు, మహిళా భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## క్షయ నిర్ధారణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి...




నాగర్‌కర్నూల్//జనవరి 27 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు గ్రామాల్లో నిర్వహిస్తున్న క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ సూచించారు. మంగళవారం ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నాగర్‌కర్నూల్ మండలంలోని పులిజాల, మల్కాపూర్ గ్రామాలలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాలను డీఎంహెచ్‌వో డాక్టర్ కె. రవికుమార్ సందర్శించి మాట్లాడారు. క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన చికిత్స అందిస్తే పూర్తిగా నయం చేయవచ్చని ఆయన తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులతో పాటు పోషకాహార కిట్‌ను అందజేస్తోందని, మంచి మాంసకృతులు గల పోషకాహారాన్ని వినియోగించడం ద్వారా త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని వివరించారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు, ధూమపానం మరియు మద్యపానం చేసేవారు, వయోవృద్ధులు, బరువు తక్కువ ఉన్నవారు, గతంలో క్షయ వ్యాధికి చికిత్స తీసుకుని కోలుకున్న వారు, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులు తదితరులు తప్పనిసరిగా క్షయ నిర్ధారణ శిబిరాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రవి శంకర్‌కు చెందిన వెన్నెల కళాజాత బృందం సభ్యులు నరసింహ, బాలస్వామి, వెంకటేష్, ఝాన్సీ తదితరులు రెండు గ్రామాలలో క్షయ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి, నివారణ, చికిత్స, పోషకాహారం అంశాలపై పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పులిజాల, మల్కాపూర్ గ్రామాల సర్పంచులు పూజావతి రాజు, చనమోని రాముడు, భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ సజ్జద్ అలీ, ఎంఎల్‌హెచ్‌పి ప్రీతి, టీబీ సూపర్వైజర్ సుంకోజు శ్రీనివాసులు, అమన్, చందు, వీరేష్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ అండతో, సర్పంచ్ చొరవతో పిప్పిరి గ్రామంలో అభివృద్ధి పరుగులు...

### సీసీ రోడ్లు నుంచి సంక్షేమ పథకాల వరకు సమగ్ర అభివృద్ధి...

### అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న ఆదర్శ విలేజ్...





ఆదిలాబాద్//జనవరి 27 ఆకాంక్ష : తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ అభివృద్ధికి కొత్త అర్థం చెబుతూ ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం బజార్హత్నూర్ మండలంలోని పిప్పిరి గ్రామం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తోంది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతగా ఉన్న సమయంలో చేపట్టిన చారిత్రక 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర ఈ గ్రామం నుంచే ప్రారంభం కావడం, ఆ సందర్భంగా ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడం పిప్పిరి గ్రామానికి వరంగా మారింది. అధికారంలోకి రాగానే పిప్పిరి గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా అభివృద్ధి చేయాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాల మేరకు గ్రామంలోని అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను వెంటనే మంజూరు చేసి పనులు చేపట్టడంతో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఒకప్పుడు సాధారణ గ్రామంగా ఉన్న పిప్పిరి, నేడు ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుంటోంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గ్రామాన్ని దత్తత తీసుకోవడంతో ప్రభుత్వ యంత్రాంగం చురుగ్గా పనిచేస్తోంది. అదే సమయంలో నూతన పాలకవర్గం ఏర్పాటు కావడంతో సర్పంచ్ నాయకత్వంలో గ్రామాభివృద్ధి మరింత వేగం పుంజుకుంది. పారిశుద్ధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామాన్ని జిల్లాలోనే ఒక రోల్ మోడల్‌గా నిలబెట్టాలనే లక్ష్యంతో పాలకవర్గం ముందుకు సాగుతోంది. సర్పంచ్ దూరదృష్టితో విద్య, ఆరోగ్యం అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచుతూ పాఠశాలల ఆధునీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల బలోపేతం, ఆరోగ్య ఉప కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన, రక్షిత మంచినీటి పథకం ద్వారా ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన తాగునీరు అందేలా చర్యలు చేపట్టారు. దీంతో గ్రామస్తుల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగు పడుతున్నాయి. వ్యవసాయంపై ఆధారపడిన ఈ గ్రామంలో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు భవిష్యత్తులో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీని ద్వారా రైతులు, రైతు కూలీలకు సంవత్సరం పొడవునా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడం వల్ల రైతుల పొలాల అభివృద్ధితో పాటు నీటి నిల్వలు పెరుగుతున్నాయి. ఫలితంగా ఎండాకాలంలో కూడా నీటి లభ్యత మెరుగుపడుతోంది. ఈ మార్పులన్నింటి వల్ల వలసలు తగ్గి, గ్రామస్తులు తమ స్వగ్రామంలోనే గౌరవప్రదమైన జీవనం గడుపుతున్నారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎటువంటి రాజకీయ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలనపై, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దత్తతపై, గ్రామ సర్పంచ్ నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగింది. మొత్తానికి ఉప ముఖ్యమంత్రి దత్తతతో పిప్పిరి గ్రామ రూపురేఖలు పూర్తిగా మారాయని, అభివృద్ధి తమ ఊరిని కొత్త బాటలో నడిపిస్తోందని గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## పెద్దపల్లి జిల్లా పాలితం గ్రామంలో సర్పంచ్‌పై అనుచిత వ్యాఖ్యలు...

### అట్రాసిటీ కేసుల బెదిరింపులపై గ్రామస్తుల ఆగ్రహం...




పెద్దపల్లి//జనవరి 27 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం పాలితం గ్రామంలో గ్రామ సర్పంచ్ వేలిచాల రాజయ్య గౌడ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, ప్రశ్నించిన గ్రామస్తులపై తిరిగి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రతినిధులు మరియు పాలితం గ్రామస్తులు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజయ్య గౌడ్ దొంగలకు మద్దతు ఇస్తున్నారని బీఆర్ఎస్ కార్యకర్త బసల్లి నరేష్ చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదం మొదలైందని గ్రామస్తులు తెలిపారు. ఈ క్రమంలో నరేష్ భార్య అరుణ గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్‌ను ఉద్దేశించి నడి రోడ్డుపై బూతులు తిడుతూ అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. సర్పంచ్‌ను ఈ విధంగా దూషించడం సరికాదని గ్రామస్తులు ప్రశ్నించడానికి ఆమె ఇంటికి వెళ్లగా, ఆ ఘటనను కుల దూషణగా చిత్రీకరించేందుకు ప్రయత్నం చేశారని ఆరోపించారు. తమపై గొడవకు వచ్చారని ఆరోపిస్తూ సర్పంచ్‌తో పాటు గ్రామస్తులందరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరింపులకు దిగుతున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కక్షలతో గ్రామంలో కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రచార కార్యదర్శి బసెల్లి నారాయణ మాట్లాడుతూ, రాజకీయ స్వార్థంతో గ్రామంలో శాంతి భద్రతలకు భంగం కలిగించడం సరైన పద్ధతి కాదన్నారు. కేవలం ప్రశ్నించినందుకే అట్రాసిటీ కేసుల పేరుతో భయపెట్టడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని తీవ్రంగా ఖండించారు. సర్పంచ్‌ను దూషించిన వారు క్షమాపణ చెప్పాల్సింది పోయి, కుల రంగు పులమడం రాజ్యాంగ బద్ధమైన చట్టాల గౌరవాన్ని తగ్గించడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజానిజాలను వెలికి తీసి గ్రామస్తులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాలితం గ్రామ ప్రజలు జంజర్ల మల్లిక, రెడ్డిమల్ల లక్ష్మి, సటు సౌందర్య, జంజర్ల లక్ష్మి, కొప్పుల సంపత్, కొప్పుల ఆదర్శ్, మామిడిపల్లి రవి, ఈదునూరి శ్రీనివాస్, జంజర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

## ఘనంగా శివ స్వాముల మహా పడిపూజ...



నాగర్ కర్నూల్//జనవరి 27 ఆకాంక్ష : నాగర్ కర్నూల్ పట్టణంలోని రూబీ గార్డెన్ దగ్గర గురుస్వామి బోజ్జన్న నివాసములో మంగళవారం గురు స్వామి పలుస విజయ్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో శివ స్వాములు శివనామ స్మరణ చేసుకుంటూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి పంచామృత, బిల్వ, భస్మ, పుష్ప అభిషేకాలు చేశారు. శివనామస్మరణతో మారు మోగించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శివ దీక్షాస్వాములు, గురు స్వాములు, భక్తులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇసుక మాఫియాపై తహశీల్దారుకు వినతిపత్రం...

### బూర్గంపాడు సర్పంచ్ కృష్ణవేణి...



భద్రాచలం//జనవరి 27 ఆకాంక్ష : బూర్గంపాడు మండల పరిధిలోని తాళ్ళగొమ్మూరు గ్రామ పంచాయతీలో అక్రమ ఇసుక దందా విస్తృతంగా సాగుతోందని ఆరోపిస్తూ, ఆ గ్రామ సర్పంచ్ కృష్ణవేణి స్వయంగా బూర్గంపాడు తహశీల్దారు ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గోదావరి నది నుంచి రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తూ గ్రామం మీదుగా వాహనాలు దూసుకు పోతున్నాయని, వాటి శబ్దాల వల్ల గ్రామ ప్రజలకు నిద్ర కూడా కరువవుతోందని ఆమె అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కేవలం అక్రమ రవాణానే కాకుండా, గ్రామ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నిల్వ ఉంచిన ఇసుకను వెంటనే సీజ్ చేసి, దందాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల భద్రత, శాంతిభద్రతలు దెబ్బతింటున్నాయని, పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం వాటిల్లుతోందని సర్పంచ్ తన వినతిపత్రంలో పేర్కొన్నారు. సాధారణంగా ఇలాంటి అంశాలపై స్థానికులు లేదా సామాజిక కార్యకర్తలు ఫిర్యాదులు చేయడం కనిపిస్తుంటే, ఈసారి గ్రామ ప్రథమ పౌరురాలైన సర్పంచ్ స్వయంగా రంగంలోకి దిగడం విశేషంగా మారింది. అక్రమ ఇసుక దందా వెనుక రాజకీయ అండదండలు ఉంటాయన్న విమర్శలు ఎప్పటినుంచో ఉన్న నేపథ్యంలో, ప్రజాప్రతినిధే అధికారులను ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదుపై రెవెన్యూ, పోలీస్ శాఖలు ఎలా స్పందిస్తాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారిందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

## ఏఐటీయూసీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ...




నాగర్‌కర్నూల్//జనవరి 27 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ జిల్లాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన డైరీ, క్యాలెండర్‌లను నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల రాజేష్‌రెడ్డి లు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి కార్మిక సంఘంగా ఏఐటీయూసీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. స్థాపన నాటి నుంచే ఏఐటీయూసీ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ కార్మికులు, కర్షకుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు సాగించిందన్నారు. సమాన పనికి సమాన వేతనం వంటి కీలక హక్కులను సాధించడంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరంతరం ప్రశ్నిస్తూ పోరాటాలు కొనసాగిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, జిల్లా సహాయ కార్యదర్శి దాంగొంట్ల వెంకట్ స్వామి, జిల్లా నాయకులు కేసుముల్లా శివకృష్ణ, హమాలి యూనియన్ జిల్లా నాయకులు గొర్ల సత్యం తదితరులు పాల్గొన్నారు. కార్మిక సంఘ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బహుజన రాజ్య స్థాపనతోనే అణగారిన వర్గాలకు న్యాయం....

### పెద్దపల్లి జిల్లాలో బహుజనుల గోస కరపత్రం ఆవిష్కరణ...

### జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజనర్సయ్య...



పెద్దపల్లి//జనవరి 27 ఆకాంక్ష : స్వతంత్ర భారతదేశానికి 77 సంవత్సరాలు పూర్తయినా బహుజనుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని, అణగారిన వర్గాల సమస్యలను ఎలుగెత్తి చాటేందుకే బహుజన్ సమాజ్ పార్టీ నిరంతరం పోరాడుతుందని బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజనర్సయ్య అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు "77 ఏళ్ల బహుజనుల గోస" కరపత్రాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇరికిల్ల రాజనర్సయ్య మాట్లాడుతూ బహుజన రాజ్య స్థాపనతోనే అణగారిన వర్గాలకు నిజమైన న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బహుజన్ సమాజ్ పార్టీ సమరోత్సాహంతో సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లాలోని అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపుతున్నామని, ప్రజలు ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్, ఇంచార్జ్ పేగ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్, జిల్లా ఈ.సి. సభ్యులు బొంకురి రమేష్, జిల్లా మహిళా కన్వీనర్ కాంపెల్లి అనిత, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బోంకురి దుర్గయ్య, రామగుండం అధ్యక్షుడు జనగామ లింగయ్య, ఇంచార్జ్ జింక ఉదయ్, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద తదితరులు పాల్గొన్నారు.

## టీవీ ఛానెల్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలి...



శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ ఫిర్యాదు...

హైదరాబాద్//జనవరి 27 ఆకాంక్ష : టీవీ ఛానెల్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. శాసనమండలి ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అయిన సిరికొండ మధుసూధనాచారి నేతృత్వంలో.. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఛైర్మన్ కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ తన ఫిర్యాదును ఛైర్మన్‌కు అందజేశారు. ఏబీఎన్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. ఇటీవల ఏబీఎన్‌లో జరిగిన ఓ డిబేట్ సందర్భంగా రవీందర్ రావును గెట్‌అవుట్ అంటూ అవమానించారు. దీనిపై ఆయన ఫిర్యాదు చేశారు. తక్కళ్లపల్లి రవీందర్ రావుతోపాటు వెళ్లి మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేతల్లో దేశపతి శ్రీనివాస్, మండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎల్ రమణ, నవీన్‌రెడ్డి ఉన్నారు.

## అమెజాన్‌లో భారీ లేఆఫ్స్.. 16,000 మందిని తొలగించేందుకు రంగం సిద్ధం...




హైదరాబాద్//జనవరి 27 ఆకాంక్ష : ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థల్లో ఉద్యోగుల తొలగింపు కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే వేల సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగించిన అమెజాన్.. ఇప్పుడు మరోసారి భారీ సంఖ్యలో ఉద్యోగాల కోతకు సిద్ధమవుతోందని సమాచారం. నేటి నుంచే ఉద్యోగుల్ని తొలగించబోతుంది. ఈసారి దాదాపు 16,000 మందిని తీసేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. నేటి నుంచి వారం రోజుల్లోపు ఇందుకు సంబంధించి ఆదేశాలొచ్చే అవకాశం ఉంది. గత ఏడాది చివర్లో అమెజాన్ సంస్థ దాదాపు 14,000 మంది స్టాఫ్‌ను తొలగించింది. ఇప్పుడు మరో 16,000 మందిని తొలగించనుంది. అంటే ఆరు నెలల వ్యవధిలోనే దాదాపు 30,000 మందిని తొలగించినట్లవుతుంది. అంతకుముందు 2023లో 27,000 మందికి ఉద్వాసన పలికింది. ఏఐ, ఆటోమేషన్ కారణంగానే ఉద్యోగుల కోత జరుగుతోందని విశ్లేషకుల అంచనా. ఉద్యోగుల తొలగింపుపై మేనేజర్లు, సీనియర్ లీడర్లకు ఈ మేరకు ఇప్పటికే సమాచారం అందింది. పనితీరు ఆధారంగా కూడా లేఆఫ్స్ జరుగుతున్నాయని అమెజాన్ ఉద్యోగులకు తెలిపింది. అమెజాన్‌లో రిటైల్, వేర్‌హౌజ్ సిబ్బందితోపాటు హై శాలరీ కార్పొరేట్, అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగుల్ని కూడా కంపెనీ తొలగిస్తోంది.

# ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకోవాలి...

## బీజేపీ ఎంపీ డీకే అరుణ డిమాండ్..




గద్వాల//జనవరి 27 ఆకాంక్ష : గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకోవాలని మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. గద్వాల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిపై మండిపడ్డారు.గద్వాల పట్టణంలో ఎవరికి ఓటు అడిగే హక్కు లేదని, ఎవరు ఏమి అభివృద్ధి చేశారో పట్టణ ప్రజలకు తెలుసని అన్నారు. తెలంగాణ స్పీకర్ ఇచ్చిన తీర్పు ప్రకారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నాడో ఆ పార్టీ కండువా కప్పుకుని ఎన్నికల్లో తిరగాలని ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు.స్పీకర్ నిర్ణయాన్ని ఎమ్మెల్యే బండ్ల గౌరవించాలన్నారు. బీఆర్ఎస్‌లో గెలిచిన ఎమ్మెల్యే బండ్ల ఇప్పుడున్నది కాంగ్రెస్ పార్టీలోనని గద్వాల ప్రజలందరికీ తెలుసు. తాను కాంగ్రెస్‌లో ఉన్నా అని చెబితే.. కాంగ్రెస్ కండువా వేసుకొని తిరిగితే ఎమ్మెల్యే పదవి ఊడిపోతదని ఎమ్మెల్యే బండ్ల ఏదో అబద్దాలు చెప్పుకుంటూ తిరుగుతున్నరన్నారు. ఆయన ఏ మొహం పెట్టుకుని మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం చేస్తారన్నారని ప్రశ్నించారు.ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ పాట పాడటం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికే సొంతమని డీకే అరుణ అన్నారు. గద్వాల పట్టణ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని, పట్టణ ప్రజలు గద్వాల అభివృద్ధి కావాలంటే బీజేపీకి పట్టం కట్టాలని డీకే అరుణ కోరారు.

# ఉద్యోగ కార్మికులు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలి...

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్...



మంథని//జనవరి 27 ఆకాంక్ష : మంథనిలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాజశేఖర్, మరియు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సదయ్యకు కార్మికులు సమ్మె నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని 2025 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఉద్యోగ కార్మికులు పాల్గొంటారని అన్నారు. మండల కేంద్రంలో జరిగే ర్యాలీ ప్రదర్శన కార్యక్రమంలో ఉద్యోగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లేష్, చందు, గట్టయ్య, అనిల్, రాధమ్మ, రమ, తదితరులు పాల్గొన్నారు.

## మెడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా ఉప్పల్

# శ్రీరామ కాలనీలో విస్తృత పర్యటన...



ఉప్పల్//జనవరి 27 ఆకాంక్ష : ఉప్పల్ డివిజన్ పరిధిలోని శ్రీరామ కాలనీలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.మంగళవారం శ్రీరామ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి విస్తృతంగా పర్యటించిన ఆమె, కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కాలనీల్లో అవసరాల ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్న రజిత పరమేశ్వర్‌రెడ్డి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతో పాటు సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. శ్రీరామ కాలనీలో మిగిలిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను అత్యంత త్వరగా పూర్తి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కాలనీలోని ప్రధాన సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు వేగవంతం చేస్తామని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంఎడబ్ల్యూఎస్ అధికారులు రజనీకాంత్‌రెడ్డి, సత్యనారాయణ, తీగ సుధాకర్, మా శెట్టి రాఘవేంద్ర, కన్నమైన నరేష్, రంగ భాస్కర్ గౌడ్, అన్ని రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఇస్మాయిల్, షాబుద్దీన్, గుమిడెల్లి శ్రీనివాస్, కుమ్మరి సాయి, గుమిడెల్లి శ్రీకర్, తీగ గిరి, జగన్ తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను తెలియజేశారు.

# నాగర్ కర్నూల్ టౌన్‌లో ట్రాఫిక్ సిగ్నల్ పనుల పరిశీలన...




నాగర్ కర్నూల్ టౌన్//జనవరి 27 ఆకాంక్ష : నాగర్ కర్నూల్ టౌన్‌లోని శ్రీపురం చౌరస్తా వద్ద పనితీరును తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్ టౌన్‌లో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు మంజూరైన ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శ్రీపురం చౌరస్తా వద్ద ఏర్పాటు చేస్తున్న ట్రాఫిక్ సిగ్నల్ పనుల పురోగతిని నాగర్ కర్నూల్ అడిషనల్ ఎస్పీ ఇన్ వెంకటేశ్వర్లు పరిశీలించారు.ట్రాఫిక్ సిగ్నల్ పనితీరు, వాహనాల రాకపోకల నియంత్రణ విధానం, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు అడిషనల్ ఎస్పీ పలు దిశా నిర్దేశాలు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ మరింత పటిష్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్ పాల్గొని, సిగ్నల్ పనుల వివరాలను అధికారులకు వివరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు పూర్తయితే నాగర్ కర్నూల్ టౌన్‌లో రోడ్డు ప్రమాదాలు తగ్గడంతో పాటు వాహన దారులకు సులభతరమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.

# డి.ఈ శ్రీధర్, లైన్మెన్ ప్రకాష్ గౌడ్‌ల సస్పెన్షన్ తక్షణమే ఎత్తివేయాలి...

## విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు ధర్నా...







నాగర్‌కర్నూల్//జనవరి 27 ఆకాంక్ష : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో విద్యుత్ డివిజన్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న డి.ఈ శ్రీధర్ శెట్టి, తాడూరు మండలం ఇంద్రకల్‌లో లైన్మెన్‌గా పనిచేస్తున్న ప్రకాష్ గౌడ్‌లను అకారణంగా సస్పెండ్ చేయడం అన్యాయమని విద్యుత్ జేఏసీ నాయకులు మండిపడ్డారు. ఈ సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా విద్యుత్ ఎస్పీ కార్యాలయం ముందు విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తాడూరు మండలం ఇంద్రకల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ షాక్‌కు గురై విద్యార్థి మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. అయితే ఈ దుర్ఘటనలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం లేదని, అయినప్పటికీ వారిపై సస్పెన్షన్ విధించడం సమంజసం కాదని తెలిపారు. వాస్తవాలను పక్కనబెట్టి ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం ద్వారా శాఖలో పనిచేస్తున్న సిబ్బందిలో అనవసర భయాందోళనలు నెలకొంటాయని హెచ్చరించారు.ధర్నా సందర్భంగా ఎస్పీ ఉన్నతాధికారులతో జేఏసీ నాయకులు ఫోన్‌లో మాట్లాడగా, ఈ అంశాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సస్పెన్షన్ అంశాన్ని పునర్విచారణ చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను తాత్కాలికంగా విరమించారు. అయినప్పటికీ సస్పెన్షన్ ఎత్తివేయక పోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యుత్ శాఖ అధికారులు, ఆర్టిజన్లు, ఆపరేటర్లు, సబ్ ఇంజనీర్లు, అకౌంట్స్ ఆఫీసర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# సింగరేణిలో అవినీతి వెలికితీశాక పాలకుల్లో వణుకు మొదలైంది...

## తెలంగాణ సీఎం కోల్ మాఫియాకు నాయకుడిలా మారిపోయారు...

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్...



హైదరాబాద్//జనవరి 27 ఆకాంక్ష : సింగరేణిలో అవినీతి వెలికితీశాక పాలకుల్లో వణుకు మొదలైందని. తెలంగాణ సీఎం కోల్ మాఫియాకు నాయకుడిలా మారిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు బొగ్గు గనుల కేటాయింపులపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఫిర్యాదు చేశారు.అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఏ బొగ్గుగనిలో లేని నిబంధన ఇక్కడనే ఎందుకు పెట్టారంటే ఇంతవరకు సమాధానం రాదన్నారు. నిజంగనే 2018 నుంచి 2024 వరకు ఈ నిబంధనను కేంద్రప్రభుత్వం సిఫారసు చేసి ఉంటే.. ఆ రోజున్న బీఆర్ఎస్ ప్రభుత్వం తరపున అన్ని టెండర్లను కూడా మేం పారదర్శకంగా పిలిచినం. అందుకే ఆ రోజు అన్నీ మైనస్ టెండర్లు వచ్చినయ్. ఎస్టిమేటివ్ కంటే తక్కువ ఖర్చుకే సింగరేణికి డబ్బులు ఆదా చేస్తూ ఆ రోజు జరిగిన మాట వాస్తవమా.. కాదా..? అని ప్రశ్నించారు. మరి ఆ రోజు టెండర్లలో లేని షరతు మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సైట్ విజిట్ సర్టిఫికేషన్ విధానం ఎందుకు పెట్టారుద? ఎవరికి లాభం చేయడానికి పెట్టారు. అంటే ఇంతవరకు ప్రభుత్వంలోని బాధ్యులు ఏ ఒక్కరూ కూడా సమాధానం చెప్పడం లేదన్నారు కేటీఆర్ .2025-26లో నిజానికి జనవరిలో ఈ నిబంధనలు లేకుండా ఒక టెండరు చేశారు. జనవరిలో టెండరు వేస్తారు.. మళ్లీ వెంటనే ఆ టెండరు రద్దు చేశారు. టెండర్లలో ఈ నిబంధన లేకుండా ఆ రోజు మీరు టెండరు పిలిస్తే మైనస్ -7 శాతానికే పనిచేస్తామని (అంటే 100 రూపాయలకు ఎస్టిమేట్ చేస్తే 93 రూపాయలకే పనిచేస్తామని) కాంట్రాక్టు సంస్థలు ముందుకొచ్చాయి. కానీ మీరు దాన్ని రద్దు చేశారు. ఈ నిబంధన పెట్టారు. దాని వల్ల తిరిగి మళ్లీ అదే ప్లేస్‌లో టెండర్ పిలిస్తే +12 (అంటే 100 రూపాయలకు అయ్యే పని 112 రూపాయలు) కావాలని చెప్పి సంస్థలు వచ్చిన మాట వాస్తవమా.. కాదా అని చెప్పాలని ప్రభుత్వాన్ని మేం డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ అన్నారు.

# వరంగల్ జిల్లా హంటర్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం..

## 9 నెలల గర్భిణీ డాక్టర్ మృతి...



వరంగల్//జనవరి 27 ఆకాంక్ష : వరంగల్ జిల్లా హంటర్ రోడ్డులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం కలకలం రేపింది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న 9 నెలల గర్భిణీ డాక్టర్‌ను లారీ ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ విషాద ఘటన స్థానికులను, వైద్య వర్గాలను తీవ్రంగా కలచివేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొలంబియా ఆస్పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మమత (33) విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలు దేరారు. హంటర్ రోడ్డులోకి రాగానే వేగంగా వచ్చిన లారీ ఆమె ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డాక్టర్ మమత తీవ్ర గాయాలపాలయ్యారు.ఘటనను గమనించిన స్థానికులు వెంటనే ఆమెను సమీప ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే పరిస్థితి విషమించడంతో వైద్యులు చికిత్స అందిస్తుండగానే ఆమె మృతి చెందినట్లు ప్రకటించారు. డాక్టర్ మమత 9 నెలల గర్భిణీ కావడంతో ఈ ప్రమాదం మరింత హృదయ విదారకంగా మారింది.విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, సహచరులు ఆస్పత్రికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. విధి నిర్వహణలో నిబద్ధత కలిగిన వైద్యురాలిగా డాక్టర్ మమతకు మంచి గుర్తింపు ఉందని, ఆమె అకాల మరణం వైద్య రంగానికి తీరని లోటని సహచరులు ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.ఈ ఘటన పట్ల వైద్య వర్గాలు, స్థానిక ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, హంటర్ రోడ్డులో తరచూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణను కఠినంగా అమలు చేయాలని, రోడ్డు భద్రత చర్యలను మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఒక వైద్యురాలు, గర్భిణీ అయిన మహిళ ప్రాణాలు కోల్పోవడం సమాజాన్ని ఆలోచింపజేసే ఘటనగా మారింది.

# ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య పరిస్థితి విషమం...




నిజామాబాద్//జనవరి 27 ఆకాంక్ష : నిజామాబాద్ జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యపై స్మగ్లర్లు కారుతో దాడి చేయడం కలకలం రేపింది. విధి నిర్వహణలో భాగంగా గంజాయి తరలిస్తున్న ముఠాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన సమయంలో స్మగ్లర్లు వేగంగా వచ్చిన కారుతో సౌమ్యను ఢీకొట్టి పరారయ్యారు. ఈ ఘటనలో సౌమ్య తీవ్రంగా గాయపడి, అపస్మారక స్థితిలో కుప్పకూలింది.తక్షణమే సహచరులు ఆమెను హైదరాబాద్‌కు తరలించి నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం, కారు నేరుగా సౌమ్య కడుపు మీదుగా వెళ్లడంతో అంతర్గత అవయవాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ముఖ్యంగా లివర్, కిడ్నీలు దెబ్బతిన్నాయని, పక్కటెముకలు పూర్తిగా విరిగిపోయాయని వైద్యులు వెల్లడించారు. ప్రాణాపాయ పరిస్థితిలో ఎడమ మూత్రపిండాన్ని తొలగించాల్సి వచ్చిందని తెలిపారు.ప్రస్తుతం సౌమ్యను ఐసీయూలో ఉంచి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు నిమ్స్ ఆసుపత్రి వైద్యులు హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. పరిస్థితి విషమంగానే ఉన్నప్పటికీ, చికిత్సకు సౌమ్య సహకరిస్తోందని పేర్కొన్నారు. తదుపరి 48 గంటలు అత్యంత కీలకమని వైద్య వర్గాలు స్పష్టం చేశాయి.ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. విధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ సిబ్బందిపై దాడి చేయడం అత్యంత అమానుషమని అధికారులు, ప్రజాప్రతినిధులు ఖండించారు.గంజాయి స్మగ్లర్లను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.పోలీస్, ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి.ప్రాణాల్ని లెక్కచేయకుండా అక్రమ రవాణాను అడ్డుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడిన సౌమ్యకు మెరుగైన వైద్యం అందించాలని, ఆమె త్వరగా కోలుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పోరాడిన సౌమ్య ధైర్యం, నిబద్ధతకు ఈ ఘటన మరో నిదర్శనంగా నిలిచింది.

# ఇండియా- యురోపియన్ యూనియన్ మధ్య కుదిరిన భారీ వాణిజ్య ఒప్పందం



న్యూడిల్లీ// జనవరి 27 ఆకాంక్ష : ఇండియా-ఈయూ (యురోపియన్ యూనియన్) మధ్య భారీ వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఇది చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అని, మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ అని ప్రధాని మోదీ అభివర్ణించారు. మంగళవారం న్యూఢిల్లీలో ఆయన ఈ ప్రకటన చేశారు. యురోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్, యురోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ అంటోనియో లూయిస్‌తో కలిసి ఉమ్మడిగా మోదీ మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు.సోమవారమే దీనిపై ఒప్పందం కుదిరిందన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఇండియా-ఈయూ ఒప్పందం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్షోభాన్ని నివారించడంలో సాయపడుతుందన్నారు. ఇది ఇండియా, యూరప్ ప్రజలకు అద్భుత అవకాశాలను కల్పిస్తుందని, ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలనపై మన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందని మోదీ అన్నారు. ప్రపంచ జీడీపీలో ఇండియా-ఈయూ వ్యాపార భాగస్వామ్య వాటా 25 శాతం ఉందని పేర్కొన్నారు. ఇండియా-ఈయూ మధ్య 1962 నుంచి నుంచి వ్యాపార, వాణిజ్య ఒప్పందం కొనసాగింది. ఇది 2004 నుంచి వ్యూహాత్మకంగా మారింది. ఈ రెండు దశాబ్దాలలో ఎదురైన అనేక అవరోధాలకు తాజా ఒప్పందం చెక్ పెట్టబోతుంది. ఇప్పుడు కుదిరిన ఈ ఒప్పందం అంతర్జాతీయంగా కీలకంగా మారనుంది. ట్రంప్ టారిఫ్‌లు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి అంశాలు అంతర్జాతీయ మార్కెట్లను గందరగోళంలో నెట్టేశాయి.ఈ సమయంలో ఇండియా-ఈయూ ఒప్పందం అంతర్జాతీయ వాణిజ్యానికి సానుకూల సంకేతాల్ని అందిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇండియాకు ఈయూ అతిపెద్ద వ్యాపార భాగస్వామిగా ఉంది. ఈయూ-ఇండియా మధ్య 2024-25 మధ్య 136 బిలియన్ అమెరికన్ డాలర్ల వ్యాపారం జరిగింది. భారత తయారీ, క్లీన్ ఎనర్జీ, డిజిటల్ వంటి రంగాల్లో ఈయూ కంపెనీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మరోవైపు భారత ఐటీ కంపెనీలు, ఫార్మా వంటి సంస్థలు యూరప్‌లో సేవలందిస్తున్నాయి.

# కరీంనగర్ జిల్లా చిగురుమామిడిలో కలకలం....

## సెల్ఫీ వీడియోలో కుటుంబ సభ్యులపై ఆరోపణలుడ

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య...




చిగురుమామిడి//జనవరి 27 ఆకాంక్ష : తన చావుకు కుటుంబ సభ్యులే కారణమంటూ సెల్ఫీ వీడియోలో ఆవేదన వ్యక్తం చేసిన ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.స్థానికుల కథనం ప్రకారం చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన నాగేల్లి రాజిరెడ్డి అనసూయ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు నాగేల్లి వెంకటేష్ రెడ్డి (29)కు రెండు నెలల క్రితమే వివాహం జరిగింది. తల్లిదండ్రుల సూచన మేరకు మండలంలోని చిన్న ముల్కనూరు గ్రామంలో రూ.12 లక్షల పెట్టుబడితో సూపర్ మార్కెట్ ప్రారంభించి, వెంకటేష్ రెడ్డి చిన్న కుమారుడితో కలిసి వ్యాపారం నిర్వహిస్తూ వస్తున్నాడు. సూపర్ మార్కెట్ సక్రమంగానే నడుస్తున్నప్పటికీ, కొంతకాలంగా తల్లిదండ్రులతో వెంకటేష్ రెడ్డికి విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. సూపర్ మార్కెట్‌కు మొత్తం రూ.17 లక్షలు పెట్టుబడి పెట్టామని పేర్కొంటూ ఆ డబ్బులు వెంటనే ఇవ్వాలని తల్లి దండ్రులు ఒత్తిడి తెస్తున్నారని సెల్ఫీ వీడియోలో వెంకటేష్ రెడ్డి పేర్కొన్నారు. వాస్తవానికి రూ.12 లక్షలే పెట్టుబడిగా పెట్టారని, అందుకు గాను ఇప్పటికే రూ.3 లక్షలు తిరిగి చెల్లించామని, మిగిలిన మొత్తాన్ని సంవత్సరంలోగా ఇస్తానని పలుమార్లు వేడుకున్నప్పటికీ వేధింపులు ఆగలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తాను తీవ్ర మానసిక ఒత్తిడికి గురవడంతో తప్పని పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు వీడియోలో తెలిపాడు.తనను నమ్ముకుని వచ్చిన భార్య మనీషాకు న్యాయం జరగాలని కోరిన వెంకటేష్ రెడ్డి, ఆమెకు రూ.10 లక్షలు ఇప్పించి ఆమె తల్లిదండ్రులకు అప్పగించాలని స్థానిక ఎస్సైని విజ్ఞప్తి చేశాడు. తన అంత్యక్రియలను ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా వైకుంఠధామంలోనే నిర్వహించాలని, దాన సంస్కారాలను తన మిత్రుడు అజయ్ రెడ్డి నిర్వహించాలని కోరాడు. అనంతరం ఉజ్జయినిలోని శుక్ర నదిలో తన అస్తికలను కలపాలని అజయ్ రెడ్డిని అభ్యర్థించాడు.తన మృతికి ఎవరూ బాధ్యులు కారని, తల్లిదండ్రులే కారణమని వీడియోలో స్పష్టంగా పేర్కొన్నాడు. ఘటన అనంతరం వెంకటేష్ రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. యువకుడి సెల్ఫీ వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ కావడంతో జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చ కొనసాగుతోంది.

# ఇండియా-ఈయూ ట్రేడ్ డీల్.. పలు వస్తువులపై ధరలు తగ్గే ఛాన్స్...



న్యూఢిల్లీ//జనవరి 27 ఆకాంక్ష : ఇండియా-ఈయూ మధ్య సోమవారం చారిత్రక ట్రేడ్ డీల్ కుదిరిన సంగతి తెలిసిందే. ఇది స్వేచ్ఛాయుత ఎగుమతులు, దిగుమతులు దోహదపడుతుంది. ఈ డీల్ వల్ల అటు యూరప్‌లో, ఇటు ఇండియాలో అనేక ఉత్పత్తులు, సేవల ధరలు తగ్గే అవకాశం ఉంది. యూరప్ నుంచి దిగుమతి చేసుకునే వాటిపై పన్నులు తగ్గుతాయి. దీంతో ఈయూ నుంచి దిగుమతి చేసుకునే చాలా ఉత్పత్తులు మనకు చౌకగా లభిస్తాయి.ప్రధానంగా ధరలు తగ్గే అవకాశం ఉన్న ఈయూ ఉత్పత్తులివి. లగ్జరీ కార్లపై ప్రస్తుతం 70-110 శాతం పన్నులు ఉన్నాయి. కానీ, కొత్త డీల్ ప్రకారం 40 శాతం వరకు మాత్రమే పన్నులు ఉంటాయి. అంటే లగ్జరీకార్లు అయిన బీఎండబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్, వోక్స్ వాగన్, రెనాల్ట్ వంటి కార్ల ధరలు తగ్గుతాయి. లగ్జరీ క్లాతింగ్ బ్రాండ్స్, లెదర్ ఉత్పత్తులు అంటే ఎక్కువగా యూరప్ ప్రొడక్టులే ఉంటాయి. ప్రస్తుతం వీటిపై 10 శాతం వరకు పన్ను ఉంటే.. కొత్త డీల్ ప్రకారం ఈ పన్నులు తగ్గుతాయి లేదా పూర్తిగా తొలగిస్తారు. దీంతో దుస్తులు, పాదరక్షలు, హ్యాండ్ బ్యాగ్స్, వాచీలు వంటి వాటి ధరలు తగ్గుతాయి. అలాగే వైన్ ఆల్కహాల్ ఉత్పత్తులపై ప్రస్తుతం 150 శాతంపైగా పన్నులు విధిస్తున్నారు. ఇకపై వాటిపై 10 శాతం వరకే పన్నులు ఉంటాయి.అంటే ఆల్కహాల్ ఉత్పత్తుల ధరలు భారీగా తగ్గుతాయి. అలాగే కొన్ని రకాల ఔషధాలు, కెమికల్స్ ధరలు కూడా తగ్గుతాయి. మన దగ్గర యూరప్ చాక్లెట్స్, పాస్తా, నూడిల్స్, డ్రింక్స్ వంటి ప్రాసెస్డ్ ఫుడ్స్ బాగా సేలవుతుంటాయి. వీటిపై ప్రస్తుతం 50 శాతం పన్నులు ఉండగా.. ఈ పన్నుల్ని భారీగా తగ్గించడం లేదా పూర్తిగా తొలగించడం చేస్తారు. దీంతో ఈ ఆహారోత్పత్తుల ధరలు కూడా అందుబాటులోకి వస్తాయి. వీటితోపాటు మనం దిగుమతి చేసుకునే ఆలివ్ ఆయిల్, ఫ్రూట్ జ్యూస్‌ల ధరలు కూడా తగ్గుతాయి

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com